విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ... స్పెషల్ బ్రాంచ్ ప్రక్షాళన

భారీగా మార్పులు చేసిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం : రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) లో తొలిసారిగా ప్రక్షాళన మిగతా 2 లో ...

కౌలు రైతు కష్టాలు

-తక్షణమే నూతన సమగ్ర కౌలు చట్టాన్ని తీసుకురావాలి

-పి.జమలయ్య డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలురైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని, వీరిలో ఎటువంటి భూమి లేని పేద కౌలురైతులే ఎనిమిది లక్షల మంది దాకా జీవనోపాధి పొందుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సా॥ : 6:23

సహారి : బుధవారం ఉ॥ : 4:56

చలో విజయవాడకు తరలిరండి

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపుమేరకు పది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చుటకు జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల చలో విజయవాడ బాధితుల కన్నీటి పాదయాత్ర ను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల జిల్లా గౌరవ మిగతా 2 లో ...

హామీల పేరుతో మోసం

- జగ్గయ్యపేటలో ఇళ్లస్థలాలు కోసం పోటెత్తిన జనం
- సీపీఐ ఆధ్వర్యంలో అర్జీలు సమర్పణ కార్యక్రమం...
- పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలి
- కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఇళ్ల స్థలాల సాధన
- సీపీఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: పేదవాడికి సొంతంటి కల సాకారం చేస్తామంటూ ఎన్నికల సమయంలో నిరుపేదలపై హామీలు వర్షం కురిపిస్తారు. ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కాలయాపన కబుర్లు చెబుతారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ప్రకటనలకే పరిమితం..ఫలితం సుదూరం అన్నట్లు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలు గడుస్తున్న పేదవాడికి ఇచ్చిన హామీలు అమలు విషయంలో ఎటువంటి ప్రణాళికలు లేకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వం కంటే మెరుగైన ఇళ్ల స్థలాలు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు పేదవాడికి మిగతా 2 లో ...

సర్వే పూర్తి చేయండి

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను నిర్దేశించిన సమయానికి సక్రమంగా పూర్తి చేసేలా రోజువారి లక్ష్యాలను నిర్దేశించి వాటిని అధిగమించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మిగతా 2 లో ...

వెటర్నరీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గన్నవరం : వెటర్నరీ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గన్నవరంలో సోమవారం వెటర్నరీ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని వెటర్నరీ కాలేజీ నుండి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి గాంధీబొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే స్టైఫండ్ పెంచాలని 45 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ప్రభుత్వం స్పందించకపోవడం మిగతా 2 లో ...

షాడో ఇన్‌స్పెక్టర్!

- విజయవాడలోని ఏ స్టేషన్‌లో అయినా అతను చెబితే ఓకే
- లారీలు సీజ్ చేసినా కేసు లేకుండా చేస్తాడు
- గంజాయితో దొరికినా అరెస్ట్ కాకుండా చూస్తాడు...
- సివిల్ వివాదాలను స్టేషన్లలోనే సెటిల్ చేస్తాడు
- చివరికి భార్యాభర్తల గొడవుల్లోనూ ఆయన చెప్పిందే వేదం
- గతంలో ఒక ఉన్నతాధికారితో ఈ షాడో ఇన్‌స్పెక్టర్‌కు సన్నిహిత సంబంధాలు
- ప్రస్తుతం ఓ సీఐ ఎక్కడికి వెళ్లినా అతను పక్కనుండాల్సిందే...
- కమిషనరేట్‌లో దీనిపై సర్వత్రా చర్చ

2

అతను విజయవాడ నగరానికి చెందిన ఓ యువకుడు... గతంలో ఓ పోలీసు ఉన్నతాధికారికి చాకచక్యంగా చేరువయ్యాడు. ఆ పరిచయాన్ని అడ్డం పెట్టుకుని అన్ని పోలీస్ స్టేషన్లలో తన హవా కొనసాగించాడు. ప్రస్తుతం ఆ పోలీసు ఉన్నతాధికారి లేకపోయినా... అతని హవా ఏమాత్రం తగ్గలేదు. ఒక సీఐతోపాటే నిరంతరం ఆ యువకుడు కూడా తిరుగుతూ షాడో ఇన్‌స్పెక్టర్‌గా పేరు పొందాడు. మాజీ ఉన్నతాధికారి, ప్రస్తుతం ఉన్న ఒక సీఐ పేర్లు చెప్పి అన్ని స్టేషన్లలో తన పనులు చక్కబెట్టుకుంటున్నాడు.

(మొదటి పేజీ తరువాయి)

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ... స్పెషల్ బ్రాంచ్ ప్రక్షాళన

జరిగింది. ఏళ్ల తరబడి ఎస్‌బీలో పని చేస్తున్న హెడ్ కాని స్టేబుళ్ల (హెచ్‌సీ) స్థానంలో కొత్త వారిని నియమించారు. ఎస్‌బీ విభాగంలో ఒకేసారి అందరినీ మూకుమ్మడిగా బదిలీ చేయడం కమిషనరేట్ చరిత్రలోనే ఇదే తొలిసారిగా కావడం విశేషం. పోలీస్ కమిషనరేట్‌లోని 26 పోలీస్ స్టేషన్లతోపాటు పలు కీలక విభాగాలలో జరిగే రోజువారీ కార్యక్రమాలపై నిఘా పెట్టేందుకు ఎస్‌బీ విభాగంలో కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు భారీగా మార్పులు చేర్పులు చేశారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌బీలో ఐదారేళ్లపైబడి ఒకే స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లను ఇతర విభాగాలకు బదిలీ చేయడంతోపాటు, పలు స్టేషన్లలో పని చేస్తూ పనితీరు ఆధారంగా ఎస్‌బీలో పోస్టింగ్స్ ఇచ్చారు. ఇటీవల కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు సిబ్బంది పనితీరుపై కమిషనర్ రాజశేఖర్‌బాబు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అంతేగాకుండా ఏళ్ల తరబడి ఒకే విభాగంలో పాతకుపోవడంతో ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. కొద్ది రోజులుగా ఈ అంశంపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన అనంతరం ఎస్‌బీకి కొత్తవారిని నియమిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఎప్పటి నుంచో ఎస్ బీలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లకు పలు పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్స్ ఇచ్చారు. అలాగే పలు స్టేషన్లలో పని చేస్తున్న కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లను కూడా బదిలీ చేశారు.

ఆరుగురు ఎస్ఐలు బదిలీ

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో పని చేస్తున్న ఆరుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను కూడా బదిలీ చేస్తూ సీపీ రాజశేఖర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌బీ ఎస్ఐ కె నబీని సీసీఎస్‌కు బదిలీ చేశారు. అజిత్ సింగ్‌నగర్ పీఎస్‌లో పని చేస్తున్న ఎస్ఐ ఎస్ శ్రీనివాసరావును కొత్తపేట (టూ టౌన్) ఎస్ ఐగా, మరో ఎస్ ఐ ఏవీ శ్రీనివాసరావును మాచవరం స్టేషన్‌కు బదిలీ చేశారు. భవానీపురం ఎస్ ఐ పీఎస్ ప్రకాష్‌ను టూ ట్రాఫిక్‌కు, వీఆర్‌లో ఉన్న జీవీ నరసింహారావును కమిషనర్ టాస్క్‌ఫోర్స్‌కు, మరో ఎస్ ఐ ఏవీ కృష్ణారెడ్డిని మైలవరం స్టేషన్‌కు బదిలీ చేశారు.

కౌలు రైతు కష్టాలు

కౌలురైతులు ఉన్నారని వీరి రక్షణ, సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టం వెంటనే తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగే స్పందన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందారావు, ఎన్టీఆర్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్,ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు, జిల్లా రైతుసంఘం నాయకులు చెరుకూరి సుబ్బారావు, బుడ్డి వెంకటరావు తదితరలతో కూడిన ప్రతినిధి బృందం ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ముకునే వెసులుబాటు లేక వ్యాపారస్తులకు,దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని ఉన్నతాధికారులకు విన్నవించారు.మీ ద్వారా వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రం పంపించి తక్షణమే కౌలుచట్టం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల ఆత్మహత్యల్లో కౌలురైతులే 90 శాతం మంది ఉన్నారని, కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన కనీసం భాదిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా కూడా అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందారావు మాట్లాడుతూ కౌలురైతులు పండిస్తున్న అన్ని పంటలకు ఉచిత భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలన్నారు. ప్రకృతి విపత్తులు, చీడపీడల సంభవించి పంటలు దెబ్బతిన్నపుడు భీమా పరిహారాలు, ఇన్ పుట్స్ సబ్సిడీలు అందించాలని కోరారు.గుర్తింపు కార్డు లేని వారికి కౌలు మిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీరాయితీ పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.యన్ టి ఆర్ జిల్లా కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి మేకల్ డేవిడ్, ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ వ్యవసాయ, ఉద్యానవను పథకాలను, బ్యాం కులు ఇచ్చే పంట రుణాలను అందించాలంటే కౌలుచట్టం తక్షణ అవసరమన్నారు. ఫార్మర్ రిజిస్టర్ లో కౌలురైతుల పేర్లు కూడా నమోదు చేసి వారికి కూడా విశిష్టగుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చెరుకూరి సుబ్బారావు, బుడ్డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విద్యార్థుల అవమానించినట్లేనని విమర్శించారు. మెడికల్ విద్యార్థులకు 13 ఏళ్ల నుండి 10% పెంచుతూ ఇప్పుడు 25 వేల స్టైఫండ్ ఇస్తున్నారని, మాకెందుకు ఇవ్వటం లేదని, అలాగే ఫీజు 10 శాతం పెంచుతూ ఇప్పుడు 40 వేలు ఫీజులు కడుతున్నామని విద్యార్థులు నిలదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

చలో విజయవాడకు తరలి రండి

అధ్యక్షులు మారుతి వరప్రసాద్ అగ్రిగోల్డ్ బాధితులకు పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను రక్షించాలని బాధితుల డిపాజిట్ల సొమ్ము చెల్లించాలని చట్టబద్ధమైన కమిటీని నియమించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని బాధితుల కన్నీరు తుడవాలని మరో ప్రాణం పోకుండా కాపాడాలని ఆరు మాసాలకు కాల పరిమితిలో అగ్రిగోల్డ్ బాధితుల పూర్తి సమస్య పరిష్కారం చూపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు తిరుపతి రావు గారు తదితరులు అందరు జరిపిన పోరాటం గత ప్రభుత్వం అనేక పోరాటాలు ఫలితంగా ఇచ్చిన 900 కోట్ల రూపాయల పరిహారం మిగిలిన పరిహారాన్ని సుమారు 6700 కోట్ల రూపాయలు పూర్తి విచారణ జరిపి మేము చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సందర్భంగా బాధితులు అందరూ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని కావున అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి 10 సంవత్సరాల 9 మాసాలు గడిచిందని ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కంపెనీ ఆస్తుల అటాచ్మెంట్ చేసి బాధితులకు డిపాజిట్లు తక్షణ పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రతిరోజు పనిచేయునట్లు సమర్థవంతమైన అధికార బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి న్యాయపరమైన చిక్కులను సత్వరం తొలగించాలని అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణ బాధ్యత ఆర్డిఓ డిఎస్పీలుగా అప్పగించాలని. ఆరు మాసాల కాల వ్యవధిలో బాధితుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కావున బాధితులందరూ 19వ తేదీ ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు చేరుకొని ధర్నా చౌక్ వరకు జరిగే అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, నరసింహారావు, ఎస్ నారాయణ, ఏడుకొండలు, షేక్ షరీఫ్, విజయలక్ష్మి, జగదీష్, తిరుపతి రెడ్డి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

షాడో ఇన్‌స్పెక్టర్!

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అతను పోలీసు అధికారి కాదు.. రాజకీయ నాయకుడు అసలే కాదు... అయినా అతను చెబితే అక్రమంగా సరుకు తరలిస్తూ పట్టుబడిన లారీలను వదిలేస్తారు. గంజాయితో చిక్కిన యువకులపైను అరెస్టు చేయకుండా పంపించేస్తారు. సివిల్ వివాదాలను సైతం స్టేషన్లలోనే పంచాయితీ చేసేస్తారు. చివరికి భార్యాభర్తల మధ్య గొడవులను సైతం అతను చెప్పినట్లుగానే రాజీ చేస్తారు. అతనికి మాత్రమే ఇదంతా ఎలా సాధ్యం... అనుకుంటున్నారా..? ఎందుకంటే అతను ఒక షాడో ఇన్‌స్పెక్టర్. ఆ షాడో ఇన్‌స్పెక్టర్ నగరంలోని పోలీసు అధికారులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ తన పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఒక దశలో సీఐలకు పోస్టింగ్‌లు కూడా అతను చెప్పినట్లు ఇచ్చారని పోలీసు వర్గాల్లో చర్చ సాగుతోంది.

అలా మొదలైంది...

విజయవాడ నగరానికి చెందిన ఆ యువకుడు షాడో ఇన్‌స్పెక్టర్‌గా మారడం వెనుక పెద్ద కథే నడిచింది. అతను దాదాపు ఆరు సంవత్సరాల కిందట నగరంలో ఓ సీఐ ద్వారా పోలీసు ఉన్నతాధికారికి దగ్గరయ్యాడు. సదరు అధికారి పుట్టిన రోజు వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించి ఆయన అభిమానాన్ని చూరగొన్నాడు. ఆ విధంగా తరచూ ఆ పోలీసు ఉన్నతాధికారిని కలుస్తూ ఇతర అధికారుల దృష్టిని ఆకర్షించాడు. తన తెలివితేటలను ఉపయోగించి కొందరు పోలీసు అధికారులకు ప్రత్యేక కానుకలు అందించి పరిచయాలు పెంచుకున్నాడు. వారి ద్వారా తనకు అవసరమైన పనులు చేయించుకుంటూ ఆరేళ్లలో షాడో ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరాడు. ప్రస్తుతం సదరు షాడో ఇన్‌స్పెక్టర్ ప్రతి రోజూ ఉదయం ఒక సీఐతో కలిసి పోలీసు జీపులో వెళ్లి ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుంటారు. ఆ తర్వాత తన రోజువారీ కార్యకలాపాలు ప్రారంభిస్తారు. ఈ విషయం ప్రస్తుతం నగరంలోని పోలీసు వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఆయన లీలలు కొన్ని...

ఇటీవల సదరు షాడో ఇన్‌స్పెక్టర్ అంబాపురంలోని ఒక డాక్టర్‌కు సంబంధించిన భూమి వివాదాన్ని పరిష్కరించాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హడావుడి చేశాడు. అదే స్టేషన్‌లోనే గతంలో ఒక మార్వాడీ యువకుడు గంజాయితో దొరికితే వెంటనే షాడో ఇన్‌స్పెక్టర్ రంగంలోకి దిగి కేసు లేకుండా చేశారని ఆరోపణలు వినిస్తున్నాయి. మరో స్టేషన్‌లో భార్యాభర్తల మధ్య గొడవ కేసులోనూ అతను జోక్యం చేసుకుని పంచాయితీ చేసినట్లు సమాచారం. ఇంకో స్టేషన్ పోలీసులు అక్రమంగా సరుకు తరలిస్తున్న లారీని పట్టుకుంటే షాడో ఇన్‌స్పెక్టర్ ఫోన్ చేసి వెంటనే విడిపించినట్లు తెలుస్తోంది. ఇలా నిత్యం ఏదో ఒక స్టేషన్‌లో ఈ షాడో ఇన్‌స్పెక్టర్ తన పలుకుబడి ఉపయోగించి పనులు చేయించుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.

సర్వే పూర్తి చేయండి

కలెక్టర్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్‌లు, ఎంపీడీఓలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం(పీ4) సర్వే బుధవారం నాటికి పూర్తి చేసేలా సచివాలయ ఉద్యోగులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పీ4 కార్యక్రమంపై అభిప్రాయాల సేకరణపై రూపొందించిన పోస్టర్లను అన్ని సచివాలయాల వద్ద ఏర్పాటు చేసి క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను ఈ నెల 25 తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేను వేగవంతం చేసి ఈ నెల 19 తేది నాటికి పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సిటిజన్ ఈకేవైసీ, హౌస్ ఇమేజ్ జీయో కోఆర్డినేట్ క్యాప్చర్, మిస్సింగ్ సిటిజన్, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వేను నిర్దేశించిన సమయానికి నూరు శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఏవైలో నూతన గృహాల నిర్మాణం మంజూరుకు డిమాండ్ సర్వేలో గుర్తించిన లబ్ధిదారులకు సంబంధించి అవసరమైన ధృవపత్రాలు ఈ నెల 31 నాటికి హౌసింగ్ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ వి.జ్యోతిబసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, డీపీఓ సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, సీపీఓ శేషశ్రీ, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నర్సింహరావు, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

హామీల పేరుతో మోసం

ఇచ్చేందుకు మంత్రిమండలిలో కేటాయింపులు జరిపామని సంబంధిత మంత్రి గొప్పగా ప్రకటించారు. నెలలు గడుస్తున్న ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం పేదవాడికి సొంత ఇంటి కల అందని ద్రాక్షగా మిలిగిపోయింది. ఎల్లప్పుడు పేదలపక్షంగా ఉండే సీపీఐ రంగంలోకి దిగింది. ఇళ్ల స్థలాలు కేటాయింపులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని పలు రూపాల్లో ప్రభుత్వానికి తెలియజేస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గం, పట్టణ సమితుల ఆధ్వర్యంలో చేపట్టిన అర్జీల సమర్పణ కార్యక్రమానికి జగ్గయ్యపేట పేదలు పోటెత్తారు. ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని నిరుపేదలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతర కూటమి ప్రభుత్వం మంత్రి వర్గం సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందని, దాని ప్రకారం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ అర్జీలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఐ జిల్లా కార్యదర్శి దో నేపూడి శంకర్ పాల్గొని మాట్లాడుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇనాం భూముల్లో ఉన్న వారికి పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం కమ్యూనిస్టుల పోరాటం వల్లనే గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. మంత్రిమండలిలో తీర్మానం చేసి నెలలు గడుస్తున్న ఇళ్ల స్థలాలు కేటాయింపులు జరగపోవడం దురదృష్టకరమన్నారు. పేదవాడికి ఇళ్ల స్థలాలు కేటాయింపులో జాప్యం జరిగితే అధికారులను, నాయకులను నిలదీస్తామని అవసరమైతే ఇళ్లను ముట్టడిస్తామని ప్రకటించారు. పేదల పక్షంగా రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వం వెంటనే స్పందించి తీర్మానం ప్రకరాం పట్టణంలో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు ఇళ్ల నిర్మాణానికి 5లక్షలు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కి అర్హులైన ఇండ్ల స్థలాల లబ్దిదారులతో అర్జీలను అందించడం జరిగిందని అన్నారు .సుమారు వెయ్యి మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని అర్జీలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాస రావు తదితరులు ప్రసంగించ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, సీపీఐ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు,పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, అసదుల్లా, ఎన్టీఆర్ జిల్లా ఏఐ వై ఎఫ్ అధ్యక్షులు కరిసే మధు, సీపీఐ వత్సవాయి మండల కార్యదర్శి జానీ ,నాయకులు మెటికల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు, ఎంద్రపల్లి భాను,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ **శివ ప్రసాద్ పాచర్ల, తండ్రి కృష్ణారావు పాచర్ల**, నివాసం 32-15-1-51, బి ఆర్ నగర్, 2వ లైన్, చుట్టుగుంట, విశాలాంధ్ర మార్గము దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520004 గారి ఆదేశానుసారం, ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా,

తేది: 25-02-2025, ఉదయం 11 గంటల ప్రాంతంలో, మా క్లయింట్ తన నివాసం నుండి పటమట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం (SRO), బెంజ్ సర్కిల్, విజయవాడకు వెళ్ళే మార్గంలో, తనకు చెందిన ఇంటి ఖాళీస్థలం ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ (**గిఫ్ట్ డీడ్ నెం.: 4423/2000, తేది 19-08-2000,** శ్రీ విజయవాడ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైనది) పోగొట్టుకున్నారు. మా క్లయింట్ తన నివాసంలో మరియు ప్రయాణించిన మార్గంలో విస్తృతంగా వెతికినప్పటికీ, అది లభించలేదు. సదరు పత్రం చట్టపరమైన మరియు ఆస్తి సంబంధిత లావాదేవీలకు అత్యంత ముఖ్యమైనది. కావున, ఎవరికైనా ఈ పత్రం లభించిన యెడల, దయచేసి క్రింది చిరునామాకు అందజేయగలరు. అందించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ అధికారములేని ఎవరి చేతినైనను ఉపయోగించబడినచో, వారిపై తగిన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని, మరియు అట్టి పత్రంపై ఎవరైనా లావాదేవీలు జరిపినచో, మా క్లయింట్ అట్టి లావాదేవీలకు ఎటువంటి బాధ్యత వహించరని తెలియజేయడమైనది.

తూపిలి రవీంద్రబాబు, న్యాయవాది,
నిట్వా లా పాయింట్. డోర్ నెం. **40-9/4-27,**
ఫ్లాట్ నెం. **32,** కె.ఎం. రావు వీధి, మున్సిపల్
ఎంప్లాయీస్ కాలనీ, విజయవాడ - **520010,**
ఫోన్ నంబర్: **8121718585**
విజయవాడ, తేదీ: **14-03-2025**

అంతరాష్ట్ర దొంగ అరెస్టు : ఏసీపీ తిలక్

విశాలాంధ్ర-నందిగామ:- రెండు నెలలుగా సబ్ డివిజన్ పరిధిలోనే కాకుండా గుంటూరు పలు ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు ఏసిపి తెలిపారు. అతని వద్ద నుండి 300 గ్రాముల బంగారం 300 గ్రాముల వెండి వస్తువులను రికవరీ చేశారని ఆయన తెలిపారు. సోమవారం స్థానిక ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను మొత్తం ఎప్పటికీ 17 చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగ నాగరాజు వద్ద నుండి 300 గ్రాముల బంగారు ఆభరణాలు, 300 గ్రాముల వెండి వస్తువులను రికవరీ చేసినట్లు ఏసీపీ తెలిపారు. నందిగామ రూరల్ సీఐ చౌహాన్,ఎస్ఐ దుర్గామల్లేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడు మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని చైతన్య నగర్ తండా బీసీ కాలనీకి చెందిన బి లక్ష్మణ్ (27) ఆరు నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం రాత్రి 2 గంటల సమయంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న వయసులో కుమారుడు మరణించడంతో తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. కిడ్నీ వ్యాధితో వందలదిమంది ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వల్లో మాత్రం చలనం రావడం లేదని సీపీఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బాధిత కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు

గ్రామ ప్రముఖుని కన్నుమూత

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని తాతకుంట్ల గ్రామ ప్రముఖుడు దమ్మాలపాటి సూర్యనారాయణ(94) సోమవారం మరణించారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సూర్యనారాయణ గతంలో సహకారసంఘం అధ్యక్షునిగా, పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం అధ్యక్షునిగా పనిచేశారు. మరణ సమాచారం తెలుసుకున్న డా.ఎన్‌టి. వెంకటేశ్వరరావు, వీరమాచినేని కృష్ణ ప్రసాద్, సాంబశివరావు, మురళికృష్ణ, సాంబశివరావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

ప్రభుత్వ పెన్షనర్స్ నిరసన

విశాలాంధ్ర-కంచికచర్ల: 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు, ఐఆర్ ప్రకటన, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వ పెన్షనర్స్ సోమవారం తాహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలపారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెన్షనర్స్ అసోసియేషన్, కంచికచర్ల శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తమ సమస్యల విజ్ఞాపన పత్రాన్ని కంచికచర్ల మండల తహశీల్దార్ వి. మానసకి అందచేశారు. కంచికచర్ల, వీరుల పాడు మండలాల పరిధిలోని పెన్షనర్స్ సంఘ అధ్యక్ష,కార్యదర్శిలు సానె రామ్మోహన్ రావు,ముండ్లపాటి పోతరాజులతో కలిసి తమ డిమాండ్లు తెలిపే ప్లేకార్డులు పట్టు కుని ర్యాలీగా వెళ్లి కంచికచర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లు నెరవేర్చాలని నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చలసాని నాగేశ్వరరావు, తాడపనేని లక్ష్మణరావు, సిహెచ్ స్వర్ణలత, షేక్ జానీమియా, బివి సర్వేశ్వర రావు, కెవివి రమణమూర్తి, బి క్రిష్ణమూర్తి, పి రమణరావు, పి.కోటేశ్వరరావు తదితర పెన్షనర్స్ పాల్గొన్నారు.

సొరంగ ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

సొరంగ మార్గాన్ని పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): విజయవాడ పాతబస్తీలోని సొరంగ ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ బృందం చేపట్టిన పర్యటన సందర్భంగా నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ప్రభుత్వ, కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సొరంగాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ కొండ ఇరువైపులకు అనుసంధానం ఉన్న సొరంగం దశాబ్దాలుగా నీరు కారుతోందని, ఇప్పుడు లీకుతీవ్రత పెరిగి రోడ్డుపై మురుగు పేరుకుపోయి వాహనదారులకు పాదాచార్యులకు ప్రయాణికులందరికీ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉంటూ హైదరాబాదు, పున్నమి ఘాట్ మీదుగా కుమ్మరి వీధులు, నాలుగు స్తంభాల సెంటర్ సితార కు భవానిపురం, ఊర్మిళ నగర్, నుండి సిటీలోకి వచ్చే సొరంగ మార్గం రాకపోకలు తీవ్రంగా ఉంటాయని, వీఎంసీ అధికారులు పనులు ప్రారంభించటం సంతోషమని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు దశాబ్దాలుగా సొరంగంపైన పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుని, కష్టమైనా జీవనం కొనసాగిస్తున్నారని, వీరికి ప్రత్యామ్నాయం చూపించి కొండపై నుండి తరలిస్తే, సొరంగం నీ ఓపెన్ చేయటంతో శాశ్వత పరిష్కారం ఉంటుందని కమ్యూనిస్టు పార్టీ భావిస్తుందని ఈ సూచనను పరిశీలించి ప్రభుత్వ, అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ పర్యటనలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు, 48వ డివిజన్ కార్యదర్శి కె వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు, చీర్ల రామస్వామి, తొత్తిడి స్వామి నాయుడు, బెవర శ్రీనివాసరావు, బొట్లు శ్రీను, అయ్యప్ప, ఎస్ వి రమణ రెడపొంగు ప్రభుదాస్, ఆర్ మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో విద్యార్థులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థులు నందివాడ మండలం, నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ బస్సులో పరీక్ష రాసేందుకు బయలుదేరి వెళ్లినట్లు ఉపాధ్యాయులు సోమవారం తెలిపారు.

CHANGE OF NAME

I, Nimmagadda Anil Roy, **S/o. Sarath Chand Nimmagadda (Old Name),** R/O- D.No:28-17-21, 3rd Floor, Ramamandiram Street, Arundalpeta, Vijayawada, NTR District -520002. A.P. I Changed my Father name to **Sarat Chand Nimmagadda (New Name)** Hence forth I will be known as **Nimmagadda Anil Roy, S/o. Sarat Chand Nimmagadda**

ముగిసిన నెమలి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం నాడు పవళింపు సేవతో ముగిసాయి. ఉత్తమ వేద పండితులు శ్రీమాన్ పరాశరం. విక్కన సాచార్యుల, బ్రహ్మత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి. గోపాలచార్యులు పూజా కార్యక్రమాలు గావించారు. ఉదయం సుప్రభాత సేవ ప్రాత: కాలార్చనలు, శ్రీ స్వామివారికి అమ్మవార్ల ధ్రువమూర్తులకు అభిషేకం గావించారు. శ్రీ పుష్ప యాగం నిర్వహించారు. ద్వాదశ ప్రదక్షిణములు.(12 సేవలు) పర్యంకాస నోత్సవం (పవళింపు)సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిని నేల. సంధ్య, ఆలయ సిబ్బంది సేవలందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజయవాడ డివిజన్‌లో స్క్రాప్ అమ్మకాలతో రూ.101.65 కోట్ల ఆదాయం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.101.65 కోట్ల అత్యధిక స్క్రాప్ ద్వారా ఆదాయం పొందింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రారంభం నుండి మొత్తం ఏ డివిజన్ ద్వారా అత్యధిక స్క్రాప్ ద్వారా ఆదాయం రాలేదు. గత డిసెంబర్‌లో ఈ డివిజన్ ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం నిర్దేశించిన రూ.79 కోట్ల లక్ష్యాన్ని అధిగమించటమే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్ల మార్కును దాటాయి. ఈ సంవత్సరం ఈ-వేలంతో డివిజన్ 18,908 మెట్రిక్ టన్నుల స్క్రాప్ మెటీరియల్‌ను పారవేసింది, సమర్థవంతమైన ఆస్తి నిర్వహణకు దాని నిబద్ధతను బలోపేతం చేసింది. పారవేయబడిన స్క్రాప్‌లో రైలు స్క్రాప్, పారదర్శకంగా ఇ-వేలం ప్రక్రియ ద్వారా వేలం వేశారు. విజయవాడ డివిజన్ 2024-25 ఆర్థిక సం.రం ముగియడానికి మూడు నెలల ముందుగానే ఈ మైలురాయిని సాధించింది. నిరుపయోగంగా ఉన్న స్క్రాప్‌ను గుర్తించడం, పారవేయడం కోసం అంకితభావంతో చేసిన ప్రయత్నాలు ద్వారానే సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా రైల్వే మొత్తం ఆదాయ ఉత్పత్తికి కూడా గణనీయంగా దోహదపడ్డాయి. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ మెటీరియల్ మేనేజర్ కె బి తిరుపతయ్య,వారి బృందం కృషిని డిఆర్‌ఎం నరేంద్ర ఎ. పాటిల్ అభినందించారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన నేమాని పావని, భర్త: నేమాని వెంకట నాగరాజు, డో.నెం. 41-4-22, మెట్ల బజార్, కృష్ణలంక, విజయవాడ -520013 వారు ది. 20-02-2025 నాడు పటమటలో ఉంటున్న తన అక్క గారి ఇంటికి తన యొక్క యాక్సిస్-125 బండి మీద వెళుతూ దారి మధ్యలో యన్.టి.ఆర్. సర్కిల్ వద్ద తన వద్ద ఉన్న సర్టిఫికేట్స్ ఫోటోస్టాట్ తీసుకొని తన అక్క గారింటికి వెళ్ళుచుండగా తన బండికి తగిలించిన బ్యాగ్ కనిపించలేదు ఆ చుట్టు ప్రక్కల వెదికినను ఎక్కడా కనిపించలేదు. ఆ యొక్క బ్యాగ్‌లో AP Mahesh Bank, విజయవాడ బ్రాంచికి సంబంధించిన తన యొక్క సంతకం చేసిన ఈ క్రింద పేర్కొన్న ఖాళీ చెక్కులు ఉన్నవి. ఆ యొక్క చెక్ నెంబర్లు: 623350 నుండి 623354, 611882, 610591, 616361, 616368, 616370, 616371, 602085, 587561, 587566, 587567, 587568, 587569, 587570 ఈ యొక్క చెక్కులను ఎవరైన ఉపయోగించటానికి ప్రయత్నిస్తే వారి మీద చట్టపరంగా తగిన చర్యలు తీసుకొనబడును.

ఇట్లు
కాటూరు నాగరాజు, న్యాయవాది
పటమటలంక, విజయవాడ.

పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 98 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 98 ఫిర్యాదులు అందాయి. సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం)లో డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలు 25, భార్యభర్తలు, కుటుంబ కలహాలు 18, మహిళా సంబంధిత నేరాలు 5, భూవివాదాలు 15, వివిధ మోసాలు 5, దొంగతనాలకు సంబంధించి 4, కొట్లాట 3, ఇతర చిన్న చిన్న వివాదాల సమస్యలకు సంబధించినవి 23, మొత్తం 98 ఫిర్యాదులు అందాయి. సమస్యలపై సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను పరిష్కారించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం :యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం.**11204110865** 1.కుర్రె శ్రీనివాసరావు, 2. కుర్రె ఉమాసుందరి 3. గుమ్మడి రాఘవయ్య (హామీదారు)	31 డిసెంబరు, 2024	13-డిసెంబరు-2024 నాటికి **రూ.11,06,724.65/-**	11-మార్చి -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: గుంటూరు జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామ పంచాయతీ ఏరియా, రావిపాడు గ్రామ డి.నం: 346-3ఎ-1, 1070.63 చదరపు గజాలు లేదా 895.4 చదరపు మీటర్లు మొత్తం విస్తీర్ణం నుండి 26.75 చదరపు గజాలు లేదా 22.36 చదరపు మీటర్ల కొలత అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటాతో 1050 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో "శ్రీ శ్రీనివాసా ఎలైట్" అపార్ట్‌మెంట్ యొక్క 3వ అంతస్తుపై పాక్షికంగా పూర్తయిన నివాసిత ఫ్లాట్ నం.407 యొక్క ఆస్తి మొత్తంగా. భూమి సరిహద్దులు: తూర్పు: స్వర్ణ అంజనేయులుకు చెందిన భూమి- 135.0 అడుగులు దక్షిణం: గోదుమూరి భాస్కర రెడ్డికి చెందిన భూమి-67-9 అడుగులు పడమర: 25.0 అడుగులు వెడల్పు రోడ్డు- 135.0 అడుగులు ఉత్తరం: 45.0 అడుగులు వెడల్పు రోడ్డు-75.0 అడుగులు. ఫ్లాట్ నెం.407 సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఫ్లాట్ నెం.407 & 406 మధ్య ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.407 & 408 మధ్య ఓపెన్ టు స్కై.			
1.	లోన్ ఎక్కౌంట్ నెం.**MHFLRESGUN000005004961** 1. పినప్రోలు విజయ పూర్ణచంద్రరావు, 2. పినప్రోలు వెంకటేశ్వరరావు	31 డిసెంబరు, 2024	13-డిసెంబరు-2024 నాటికి **రూ.12,16,524.90/-**	13-మార్చి -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: కృష్ణా జిల్లా, విజయవాడ సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, ముత్యాలంపాడు, దేవీనగర్, రీ-సర్వే నెం:32/1 & 2 పి, అసెస్‌మెంట్ నంబర్:476110, డోర్ నంబర్: (పి.నం.3346) 42-2/11-233/20సి నందు గల ఆస్తి మొత్తంగా. విస్తీర్ణం: 209 చదరపు గజాలు లేదా 174.75 చదరపు మీటర్ల విస్తీర్ణం నుండి 29-86 చదరపు గజాల అవిభాజ్య వాటా కలిగిన స్థిరమైన భూమి. ఉత్తరం : వలివర్తి సంజీవరాజు స్థలం, దక్షిణం: వలివర్తి సంజీవరాజు స్థలం, తూర్పు: అట్లూరి నాగరత్నం స్థలం, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. షెడ్యూల్-బి: కృష్ణా జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, ముత్యాలంపాడు, దేవీనగర్, రీ-సర్వే నెం: 32/1 & 332 2 పి, డోర్ నంబర్: (పి.నెం.3346) 42-2/11-233/20సి విస్తీర్ణం: 209 చదరపు గజాలలో 29-86 గజాల అవిభాజ్య వాటా , "శ్రీదేవి మణికంఠ నివాస్" అపార్ట్‌మెంట్, పాతది అసెస్‌మెంట్ సంఖ్య:30173హెచ్161సి, అసెస్‌మెంట్ నంబర్: 476110, కొత్త అసెస్‌మెంట్ నెం.1073173421, రెండవ అంతస్తు, ఫ్లాట్ నెం:ఎస్ఎఫ్-1. విస్తీర్ణం: 605 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, అన్ని అనుభవ హక్కులతో 50 చదరపు అడుగుల ఉమ్మడి ఏరియా. ఉత్తరం: మెట్లు, కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై,			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: **18 మార్చి, 2025** — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

నీటి శుద్ధిని పరీక్షించండి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నీటి శుద్ధిని నిరంతరం పరీక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యాటంలో భాగంగా డివిజన్లోని సమస్యలను తెలుసుకునేందుకు సోమవారం 38వ డివిజన్ కార్పొరేటర్ రహమతున్నీసాతో కలిసి భవానిపురంలోని హెడ్ వాటర్ వర్క్స్, చేపల మార్కెట్, హిందూ శ్మశాన వాటిక, కుమ్మరిపాలెం శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, అధికారులు నిరంతరం నీటి శుద్ధతను పరీక్షిస్తుండాలని, ప్రజల ఇంటి వద్ద నీటి పరీక్షలు నిరంతరం నిర్వహిస్తుండాలని, తాగునీటి సరఫరా చేసే పైపులు డ్రెయిన్ క్రాసింగ్స్లో లేకుండా సచివాలయం సిబ్బంది, ఏఈలు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, తరచుగా వాటర్ ట్యాంకులు రిజర్వాయర్లను పరిశుభ్రపరుస్తుండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వి.ప్రసాద్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

హస్తకళాకారుల కోసమే స్టాల్ ఇన్ మాల్

నాబార్డ్ జీఎం డా. కెవిఎస్. ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గ్రామీణ హస్తకళాకారులచే తయారు చేయబడిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలనే లక్ష్యంతో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు నాబార్డ్ జీఎం డా. కెవిఎస్.ప్రసాద్ తెలిపారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పివిపి మాల్‌లో నిర్వహించిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన అమ్మకాల ముగింపు కార్యక్రమానికి నాబార్డ్ జీఎం ముఖ్య అతిథిగా హాజరై స్టాల్స్ ద్వారా అమ్మకాలు నిర్వహించిన హస్తకళాకారులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, యువతకు హస్తకళా ఉత్పత్తులపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. నేస్తం సంస్థ సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో గత ఏడాది విశాఖపట్నం, విజయవాడ పట్టణాల్లో స్టాల్ ఇన్‌మాల్స్ ప్రదర్శనను నిర్వహించి ఒక్కో ప్రదర్శన 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఒక్కొక్క కళాకారుడు, చేతివృత్తిదారులకు 15 రోజుల పాటు ప్రదర్శన అమ్మకాలు నిర్వహించుకొనేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం మిలింద్ చౌసాల్కర్, నేస్తం సంస్థ డైరెక్టర్ కె.నందిని, పివిపి మాల్ అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, నేస్తం సంస్థ ప్రతినిధులు వై.గోపి, వినయ్, శ్రీనివాస్, సూర్యబాబు, స్వయం సహాయక బృందాల మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలం లో 6 సెంటర్లలో 897 మంది పదో తరగతివిద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయవలసి ఉండగా సోమవారం 887 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 10 మంది విద్యార్థులు గైర్హాజరు హాజరయ్యారు. కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ సెంటర్లో 199 మంది విద్యార్థులకు గాను 198 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులు ముందస్తు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు జరుగుతున్న సెంటర్లలో పోలీసులు ముందస్తుగా 144 సెక్షన్ విధించారు.

ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : సోమవారం డివిజన్ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసామని గుడివాడ మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటుచేసి పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ బంటుమిల్లి శాఖ అధ్యక్షుడు చండిక గంగాజలరావు విజ్ఞప్తి చేస్తూ సోమవారం ఇంచార్జ్ తహశీల్దార్ కాగిత పూర్ణ చంద్రరావుకు సంఘసభ్యులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాజలరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఫన్షనర్స్ సమస్యలు పరిష్కరించేందుకు 1-7-2023 సంవత్సరం నుండి పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టె నాగభూషణం ,బాస్కర్ రావు, వరసా పద్మనాభరావు ,బి వెంకన్న తదితరులున్నారు.

21 మందికి సీఎంఆర్ అందజేత

విశాలాంధ్ర-ఉయ్యూరు : స్థానిక వై.వి.బి.రాజేంద్రప్రసాద్ చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 21 మందికి 19 లక్షల 60 వేల చెక్కులను బాధితులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ సాయి, తెదెపా నాయకులు యలమంచిలి ప్రసాద్, జంపాన నరసింహారావు, తేజ, వాసు, శేషగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వ పథకాల అమలులో గ్రామపంచాయతీ కార్యదర్శులు తీవ్ర పనిభారంతో సతమతమవుతూ ఇబ్బందులు పడుతున్నారని వారికి పని భారం తగ్గించే అవకాశం కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో జే విమాదేవికి వినతి పత్రం అందచేశారు. పనిభారపు వత్తిళ్లతో అనారోగ్యానికి గురి అవుతున్నారని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తలకు మించిన భారమైన విధులు చీకటితో మొదలుపెట్టి సాయంత్రం వరకు కొనసాగుతున్నా యని, దీనివల్ల వారంలో ఏడు రోజులు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం కేటాయించిన టాస్క్ పూర్తి చేయలేకపోతున్నామని దీనివల్ల శారీరక మానసిక ఒత్తిళ్లకు లోనై షుగర్,బిపి లాంటి అనారోగాలకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో పంచాయతీ కార్యదర్శులకు కేటాయించే విధులు హేతుబద్ధీకరణ చేసి కార్యదర్శులు పై పని భారం తగ్గించి సెలవు దినములలో విశ్రాంతి తీసుకునే వెసులుబాటు కల్పించడానికి ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరి ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. వినతి పత్రం సొంతంగం చేసిన కార్యదర్శులలో కెవి సోమేశ్వరరావు, కే సందీప్ రెడ్డి, జె దేవచంద్రరావు, లోయ నాగ వెంకట కళావతి, కెవి ఆంజనేయులు, వి ప్రభు కుమార్, ఐవి హనుమాన్ గౌడ్, చప్పిడి లక్ష్మణరావు,ఎం.ఎన్.ఎస్. మూర్తితదితరులున్నారు.

సహకార సంఘాలను బతికించండి

విశాలాంధ్ర-పెడన : సహకార సంఘాలను బతికించి బడ్జెట్లో రూ. 2 వేల కోట్లు కేటాయించాలని పట్టణం లో సోమవారం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోమవారం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులు అర్ధనగ్న ఆక్రందన నిర్వహించారు. అర్థ నగ్న ప్రదర్శన అనంతరం చేనేత నాయకులు కట్టా హేమ సుందరరావు, పేరిశెట్టి ఉమా కాంతారావుబూసం. బాలసుబ్రమణ్యం, బళ్ళ. మల్లికార్జున రావు,జాగా బత్తుల ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ 80 ఏళ్ల నుండి చేనేత సహకార సంఘాల ద్వారా కార్మికులకు ఉపాధి చూపిస్తున్న సొసైటీలు గత ఎనిమిది సంవత్సరాలుగా గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనంతరం జగన్ ప్రభుత్వం మళ్లీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రవ్యాప్తంగా 72 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా సహకార సంఘాలను నిర్వీర్యం చేసి చేనేత కార్మికులకు పని లేకుండా చేశారు చేనేత కార్మికులను మెరుగైన ఉపాధిని చూపిస్తానని గతం కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తామని నమ్మబలికిన ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఉన్న నేతల నేస్తంతో సహా అన్ని పథకాలు రద్దుచేసి చేనేత కార్మికులను నిలువునా ముంచారు చేనేత సహకార సంఘాల స్థాపన ధ్యేయంగా భారతదేశంలో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సహకార సంఘాలను బతికించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిచ్చుక సోమేశ్వరరావు కుర్మా.శ్యాంప్రసాద్ పడవల కోటిలింగం కుర్మా విగ్నేశ్వర రావు బట్ట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌పై కొంతమంది వ్యక్తులు అసత్య ప్రచారాలను చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నేషనల్ చీఫ్ వైస్ చైర్మన్ గుడివాడ కృష్ణ కిషోర్ తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుస్తున్నటువంటి మా సంస్థ పైన అసత్య ప్రచారాలను సోషల్ మీడియా అలానే కొన్ని ప్రైవేట్ వాట్సాప్ గ్రూప్‌లలో చైర్మన్ ప్రతిష్టను సంస్థ యొక్క విలువలను దెబ్బతీసే విధంగా సంస్థ నుంచి బయటకు వెళ్లిన వ్యక్తులు అలానే సంస్థ నుంచి తీసివేయబడ్డటువంటి సభ్యులు వ్యవహరించడం బాధాకరమైన విషయం, అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ సిహెచ్ అజయ్ బాబు మాట్లడుతూ సంస్థ కార్యక్రమాలపై ఆర్థిక విషయాలపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో ట్రోల్ చేస్తూ సంస్థ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. సంస్థ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు చేసినటువంటి కార్యక్రమాలకు సభ్యులు స్వచ్ఛందంగా వారు నచ్చి ఇచ్చినటువంటి డొనేషన్స్‌ను ఆడిట్ రూపంగా మూడు సంవత్సరాలనుంచి సబ్మిట్ చేయడం జరుగుతూ ఉందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఇటువంటి ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటానికి సంస్థ సిద్ధంగా ఉందన్నారు.ఈ సమావేశంలో సంస్థ సభ్యులు రూపునాథ్ లక్ష్మీ రాణి తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు

విశాలాంధ్ర-కూచిపూడి : మండలంలోని 6 కేంద్రాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు సోమవారం నుంచి పరీక్షలు రాశారు. పదవ తరగతి పరీక్షల్లో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులతో కలిపి 534 మందికి ముగ్గురు గైర్హాజరు తో 531 మంది పరీక్షలు రాశారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నందిగామ :- పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్డీఓకు పెన్షనర్ల సంగం ట్రెజరర్ వాసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో పెన్షనర్లతో కలిసి వినతి పత్రాన్ని సోమవారం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిఏ లు విడుదల చేయాలని పాత పద్ధతిలో ప్రకటించిన విధంగా డిఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మందాది వెంకటేశ్వర్లు,కొంగర దుర్గాప్రసాద్, వెంకటరత్నం, ధర్మారావు, ఆంజనేయులు పలువురు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

మొవ్వలో మీకోసంలో 5 దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 5 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ కేమస్తాన్ తెలిపారు.

కాన్షీరామ్ విగ్రహ పున:ప్రతిష్ఠకు స్థలం చూపండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో శంకర్ విలాస్ బ్రిడ్జి స్థానంలో నూతన ఫ్లై ఓవర్ నిర్మాణానికి పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షీరామ్ విగ్రహాన్ని సముచిత ప్రదేశంలో పున:ప్రతిష్ఠతకు స్థలం చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులును బహుజన సమాజ్ పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడవల్లి మణికుమారి, అధ్యక్షులు మన్నేపల్లి శ్యామ్, కన్వీనర్ పచ్చిగొళ్ల రవితేజ, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శృంగారపాటి బాబురావు, ఉపాధ్యక్షులు అహ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మంగళగిరి ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తాడేపల్లి మహానాడు ఒకటవ సచివాలయం స్వర్ణాంధ్ర స్వచ్ఛా ఆంధ్రలో భాగంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూలకారణమని, ప్లాస్టిక్ రహిత జీవన విధానంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, స్వచ్ఛ్ ఆంధ్రలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవశ్యమని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా అందరినీ చైతన్య పర్చుదామన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, దారాదాసు, అద్దంకి మురళి కేళి, వెంకటేశ్వరావు, ఇట్టా భాస్కర్, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, అన్నెం కుసుమ, కె.అంజిరెడ్డి, కె వెంకటరావు, సంక్రాంతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రచారం చేయాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : గ్రామాలలో కేంద్ర పథకాలను ప్రచారం చేయాలని గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. స్థానిక శివాలయ కళ్యాణ మండపం నందు మండల పార్టీ అధ్యక్షుడు వెలగా గంగాధరరావు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో తిరుపతిరావు పాల్గొని 16 మంది సభ్యులతో మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ నిబంధనలను అనుసరించి కమిటీలో ఐదుగురి మహిళలకు స్థానం కల్పించామన్నారు. నూతన కార్యవర్గసభ్యులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పీఎం. కిసాన్, పీఎం.ఆవాస్ యోజన, జన్‌ధన్ యోజన, రోడ్లకు మంజూరు చేసిన రెండు లక్షల కోట్ల నిధులు, తదితర పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బూత్ స్థాయి కమిటీలను వెంటనే భర్తీ చేయాలని మండల పార్టీ అధ్యక్షుడుని ఆదేశించారు. పరాంకుశం శ్రీనివాస్, జంధ్యాల వెంకటరామ లింగేశ్వరశాస్త్రి, వైవీ సుబ్బారావు, సీహెచ్.కుమార్ గౌడ, బి.రామకృష్ణ, పి.వెంకట సుబ్బారావు, బొల్లేపల్లి బాజీబాబు, నాగిరెడ్డి, భీమినేని రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోప్‌విన్ హాస్పిటల్స్‌లో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని స్థానిక గుంటూరు వారితోట 7వ లైన్‌లో ఉన్న హోప్‌విన్ హాస్పిటల్స్ ప్రాంగణం నందు ఆ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, చైర్మన్ ఆఫ్ హోప్‌విన్ హాస్పిటల్స్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమా సుల్తానాల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యులు, హోప్‌విన్ హాస్పిటల్స్ వైద్యులు, గుంటూరు పట్టణంలోని వైద్యులు, రంజాన్ ఉపవాస దీక్షాపరులు, సిబ్బంది పాల్గొన్నారు. తొలుత భక్తి పారవశ్యంతో ప్రార్థనలు చేసిన అనంతరం డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ షమా సుల్తానాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ఆరగించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-తెనాలి : విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్ల పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు గతంలో ఎన్నో కూడా ఎన్నోసార్లు ఇబ్బందులకు గురయ్యారు. ఇదే కోవలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలలో కూడా అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. తెనాలి, ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూలులో రూమ్ నెంబర్ 3లో ఇన్విజిలేటర్ నిర్లక్ష్యం వలన 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థికి ఒక సిరీస్ పేపర్‌కు బదులుగా మరో సిరీస్ పేపర్‌ను ఇవ్వడంతో పరీక్ష రాసిన విద్యార్థిని దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది. మామూలుగా రాయవలసిన 3-2 పేపర్‌కు బదులుగా 1-3 పేపర్‌ను ఇచ్చి పరీక్ష రాయించారు. పరీక్ష పూర్తి అయిన అనంతరం ఇన్విజిలేటర్ చేసిన తప్పు బయట పడడంతో విద్యార్థిని తల్లిదండ్రు లు ఇన్విజిలేటర్‌ను నిలదీయగా సమాధానం చెప్పలేక మిన్నకుండిపోయారు. విద్యాశాఖాధికారులు చోద్యం చూస్తున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇన్విజిలేటర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

విజయవాడ ధర్నాను జయప్రదం చేయాలి: రమేష్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏళ్ల తరబడి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రమ దోపిడికి గురవుతున్నారని, పనికి తగ్గ వేతనాలు చెల్లించడం లేదని పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. పనికి తగ్గ వేతనాలు పెంచమని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించి జీవో నెం.2ను విడుదల చేసిందని, అది సరైన పద్ధతి కాదని, ఆప్కాస్‌లో పని చేస్తున్న పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీవో నెం.2 సవరించి మినిమం ఆఫ్ టైం స్కేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, ఆప్కాస్‌ను రద్దు చేయాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19వ తేదీన జేఏసీ ఆధ్వర్యంలో జరిగే చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడి పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగులకు న్యాయం జరగని పక్షాన త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విధులు బహిష్కరణ చేసి కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు.

చెంచు కుటుంబాలకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర - రెంటచింతల: చెంచుగూడేల్లోని మహిళలు పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడకుండా వీరి కోసం కేంద్ర ప్రభుత్వం ఫుడ్ బాస్కెట్ పథకానికి శ్రీకారం చుట్టింది. సంవత్సరంలో ఏడు నెలల పాటు పౌష్టికాహారం అందజేయాల్సిన ఈ పథకానికి గత వైకాపా హయాంలో అధికారులు పట్టించుకోలేదు. వివిధ పథకాల అమలుకు కేంద్ర నిధులు విడుదల చేసినా ఐదేళ్ల అధికారంలో ఉన్న వైకాపా చెంచుల ప్రగతిపై దృష్టి సారించపోవడంతో నేడు కూటమి ప్రభుత్వం చొరవ చూపడంతో చెంచుల సంక్షేమానికి శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐ టి డి ఎ) ద్వారా నిత్యావసర సరుకులను అందజేస్తోంది. ఈ క్రమంలో స్థానిక రేగులమాణ్యంలోని చెంచు కుటుంబాలకు సోమవారం నూనె కందిపప్పు మరో 10 రకాల సరుకుల కిట్లను అధికారులు పంపిణీ చేశారు. దీంతో చెంచు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో టీడీపీ నేతలు మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మారాజు శ్రీను, ఒరుగంటి ఇన్నారెడ్డి, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరావు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కఠినిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరసగా మూడు కేసులు నమోదు అయితే పీడీ యాక్టులు నమోదు చేస్తామని మంగళగిరి గ్రామీణ సీఐ వై.శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. మంగళగిరి మండల కాజా గ్రామ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులను మంగళగిరి గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన యువకులు గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందిన మేరకు పోలీసులు బృందాలను ఏర్పాటు చేశారు. కాజా గ్రామ పరిధిలోని నంబూరు కెనాల్ వద్ద యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. పదిమంది యువకులలో ఒక యువకుడు పరారవ్వగా 9 మందిని స్టేషన్కు తరలించి వారి వద్ద నుంచి సుమారుగా 95 వేల విలువ కలిగిన ఒక కేజీ 900 గ్రాముల గంజాయిని, ఒక స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కొంతమంది పై గతంలో కొన్ని కేసులు ఉన్నట్లు తెలిపారు. యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో డి శ్యామ్, సిహెచ్ శేఖర్ బాబు, చలమారావు, సాగర్ బాబు, రాము, వేమన్న కుమార్, సురేష్, పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోమెడికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందు అనే అధ్యాపకురాలికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ ఛాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'డిజైన్ ఆఫ్ సీమాన్ ఎపిరేటినల్ విజన్ రీస్టోరేషన్ సిస్టమ్' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.పిచ్చయ్య, బెంగళూరులోని అల్లియన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రమణమూర్తిలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందును వర్సిటీ వైస్ ఛాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

ఎమ్మెల్సీకి సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి: బీజేపీ సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా నియమితులైన సందర్భంగా సోమవారం తాడేపల్లిలోని సోము వీర్రాజు నివాసంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, బిజెపి గుంటూరు జిల్లా ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, బిజెపి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, బిజెపి కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెలకారు రాకేష్ జి, బిజెపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కాండ్రు భాను కిషోర్, సీనియర్ కార్యకర్త దామర్ల దుర్గారావు పాల్గొన్నారు.

6 రోజుల కార్యశాల ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీ బీసీఏ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ పైథాన్ లలో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 6 రోజుల కార్యశాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన నలుగురు ట్రైనర్లు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని, ఈ విధమైన శిక్షణ ద్వారా విద్యార్థులు గ్లోబల్ సర్టిఫికేషన్స్‌ను సాధించడమే కాకుండా చక్కని ఉపాధి అవకాశాలను పొందుతారని, ఉన్నత విద్యావకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన కెఎల్ నైపుణ్యాభివృద్ధి విభాగం, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్కిల్‌డెవలప్‌మెంట్, స్టూడెంట్స్ ప్రోగ్రెషన్ డీన్ ఆచార్య డాక్టర్ ఎ.శ్రీనాథ్, బీసీఏ విభాగ అధిపతి డాక్టర్ భగవాన్, అధ్యాపకులు రామకృష్ణ, హేమలత, సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీదులో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ సహా మిగతా గ్రామీణ మండలంలో అన్ని మసీదుల పరిధిలో ఉపవాసాలు ఉంటున్న ముస్లింలకు తోటి సోదరులు ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. దీనిలో భగంగానే నడికుడిలోని మక్కా మసీదులో స్థానిక వస్త్ర వ్యాపారి షేక్ సిలార్ ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తొలుత ప్రత్యేక నమాజు చేశారు. ఇఫ్తార్ ఇచ్చిన సిలార్‌ను తోటి ముస్లిం సోదరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమాంలు అబ్దుల్ రహిమాన్, ఉమర్ ఫారూఖ్, ముగ్గు మిల్లు వ్యాపారులు సయ్యద్ సైజాన్, సయ్యద్ మస్తాన్ వలీ, సయ్యద్ జాకీర్ హుస్సేన్, శిల్పి సుభానీతో పాటు మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

సకాలంలో సరుకులను అందించాలి

విశాలాంధ్ర-దుర్గి: సకాలంలో నిత్యావసర సరుకులను కార్డుదారులకు అందించాలని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ రేషన్ షాప్ డీలర్స్, ఎం.డి.యు బియ్యం పంపిణీదారులను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఈకేవైసి పెండింగ్, రేషన్ పంపిణీ పై డీలర్స్, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసి పెండింగ్ లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా కార్డుదారుల నుంచి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. అలా కాకుండా బియ్యం ఇవ్వలేదని ఫిర్యాదు వస్తే సంబంధిత షాపు తనిఖీ చేసి, విచారణలో నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరీక్షా కేంద్రాల పరిధిలో 144

విశాలాంధ్ర-గురజాల: తహశీల్దార్ ఉత్తర్వుల మేరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు గురించి 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు 9గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు గురజాలలో గల గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, శివాని విద్యానికేతన్, గవర్నమెంట్ హై స్కూల్, పల్లెగుంతలో గల ఏపీ మోడల్ స్కూల్ ల పరిసర ప్రాంతాల్లో ఒక కిలోమీటర్ పరిధిలో సెక్షన్ 144 సిఆర్పిసి అమలులో ఉన్నందున చుట్టు పక్కల ఎవరు ఉండకూడదని, గుమ్మి కూడదని పట్టణ పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య తన రీసెర్చ్ వర్క్ 'ఏ న్యూ పారాడిజిం ఆఫ్ సెక్యూరిటీ మోడల్'ను క్రౌన్ పబ్లిషింగ్ ద్వారా పుస్తక రూపంలో ప్రచురించిన పుస్తకాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర్ రావు సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు. రీసెర్చ్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ ఆర్.శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలా మణి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరు శ్రీనివా సరావు పాల్గొన్నారు.

విజన్-2020 విజయమే

2047 స్వప్నం సాకారానికి స్ఫూర్తి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో విజన్ -2020 ద్వారా సాధించిన విజయాలే 2027 స్వప్నం సాకారానికి స్ఫూర్తి అని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబుకు - జగన్‌కు బాధ్యతగల తండ్రి ప్రణాళికలు, రాజకీయ అనుభవం లేని కొడుకు చేసిన దివాళాకోరు పనులకు ఉన్నంత తేడా ఉందని, అది ప్రజలు ఇప్పటికే గమనించారని ఎద్దేవా చేశారు. ప్రజల భాగస్వామ్యం, ఎన్డీయే ఆధ్వర్యంలో సుస్థిర ప్రభుత్వంతోనే విజన్-2047 తప్పక నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారాయన. సోమవారం అసెంబ్లీలో ఈ మేరకు జరిగిన చర్చలో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ఆకాంక్ష, చంద్రబాబు ఆశయం ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో 2047 కల్లా అన్ని రంగాల్లో నంబర్-1గా నిలబడాలన్న లక్ష్యం సాధించడమే అన్నారు. పేదరిక నిర్మూలన కోసం తీసుకున్న ఇంటికో పారిశ్రామికవేత్త నినాదం తప్పక ఫలితాలు ఇస్తుందని తెలి పారు. చంద్రబాబు అప్పట్లో విజన్-2020 అంటే కొందరు నమ్మలేదని, కంప్యూటర్లు అన్నం పెడతాయా అనే అనుమానం వ్యక్తం చేసిన వారికి సైబరాబాద్ అభివృద్ధే ఒక నిదర్శనమన్నారు. 1996లో ఉమ్మడి ఏపీ ఐటీ ఆదాయం రూ.5వేల కోట్లు ఉంటే 2023-24లో హైదరాబాద్ నుంచి 2.7లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయన్నారు. ప్రతి రైతు కుటుంబం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు వచ్చారని.. వారంతా దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. అమెరికా తలసరి ఆదాయం 60వేల డాలర్లుగా ఉంటే... అక్కడ స్థిరపడిన తెలుగువారి తలసరి ఆదాయం లక్షా 20వేల డాలర్లని గుర్తు చేశారు. ఇప్పుడు అదే తరహాలో ఏపీకి 2047లో తలసరి ఆదాయం రూ.35లక్షలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నారని.. తప్పక సాధిస్తామన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ సర్వనాశనం చేశాడని ఆ కలలన్నీ ఇప్పుడు తిరిగి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ చేసిన తప్పిదాలు, అలస్యంతో పోలవరం, అమరావతి నిర్మాణ వ్యయం వేల కోట్లు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టిసీమ ద్వారా రూ. 50వేల కోట్ల దిగుబడులు సాధిస్తే దాన్నీ కూడా ఆపేశారని వాపోయారు. నాడు రూ. 5లక్షల కోట్ల పెట్టుబడులతో 5.14 లక్షల ఉద్యోగాలు కల్పించామని, అప్పట్లో 4శాతం ఉన్న నిరుద్యోగాన్ని జగన్ 24శాతానికి చేర్చారన్నారు. చంద్రబాబు తలపెట్టిన నాలెడ్జ్ ఎకానమీ ద్వారా లక్షల ఉద్యోగాలు. 5 నదుల అనుసంధానంతో 30లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని.. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్‌తో పాటు సంపన్నరాష్ట్రంగా దేశంలోనే నంబర్-1 గా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

తెలనాకుల ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందజేత

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు జిల్లాలోని మాచర్ల, గురజాల నియోజక వర్గాల పరిధిలో ఉన్న 15 గ్రామాల్లోని 15 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న వేయి మందికి పైగా విద్యార్థులకు సీపీఐ సీనియరు నాయకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్య నారాయణ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. సోమవారం నుంచి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలనాకుల సత్యనారాయణ తన ట్రస్టు సభ్యుల సహకారంతో వీటిని విద్యార్థులకు అంతకు ముందు అందజేశారు. తంగెడ, పిన్నెల్లి, దాచేపల్లి, మాచవరం, రామాపురం, కేసానపల్లి, బ్రాహ్మణ పల్లి, మాదినపాడు, ముత్యాలంపాడు, గామాలపాడు, తుమ్మల చెరువు, పెదగార్లపాడు, పెదకొద మగుండ్ల తదితర గ్రామాల్లోని విద్యార్థులకు తెలనాకుల సత్యనారాయణ చేతుల మీదుగా ఇటీవల ఇచ్చారు.

సర్వమత సమానత్వానికి ప్రతీక ఇఫ్తార్: నాగూర్ భాష

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సర్వమత సమానత్వానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్.నాగూర్ భాష పేర్కొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని స్థానిక పొన్నూరు రోడ్డులోని ముస్లిం కాలేజీ నందు 'ఉపవాస దీక్షలు చేస్తున్న సుమారు 4,500 మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కేర్‌వెల్ హాస్పిటల్స్ ఎండీ గౌస్ భాష, డాక్టర్ నాగూర్ భాషల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొలుత అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్దనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నాగూర్ భాష మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి సామాజిక సేవా భావంతో గుంటూరువారితోట 7వ లైనులో కేర్‌వెల్ హాస్పిటల్ స్థాపించి అతి తక్కువ ఖర్చుతో పేదలకు వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

21న పార్టీల ప్రతినిధుల సమావేశం

విశాలాంధ్ర-గురజాల: ప్రతి నెల మొదటి వారం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కేంద్రం, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఓటరు నమోదు అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో సోమవారం పేర్కొ న్నారు. దీనిలో భాగంగా ఈనెల 21 గురువారం 100- గురజాల నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం లో ఉదయం 10 గంటలకు జరుగు సమావేశానికి ఏఈఆర్‌ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. సదరు సమావేశంలో అంశాలను ఎన్నికల సంఘానికి తెలియజేస్తామన్నారు.

CHANGE OF NAME

I, **AISHWARYA RAJLAXMI BASAVARAJ ITAGI** (Old Name), W/o. **Abhinav Bhagavatula**, Resident of Door No.30-6-869, Saradamba Building, Ground Floor, 1st Lane, Pandaripuram, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **AISHWARYA RAJLAXMI ITAGI** (New Name) W/o. **Abhinav Bhagavatula.** Hereafter my name is known as **AISHWARYA RAJLAXMI ITAGI** (New Name) W/o. **Abhinav Bhagavatula.**

CHANGE OF SURNAME

I, **ADDANKI MOUNIKA** (Old Name), W/o. **Sridhar Babu Addanki**, Resident of Door No:26-38-94, Saisadan, 14th Lane, A.T. Agraharam, Guntur - 522004, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **PARASA MOUNIKA** (New Name) W/o. **Sridhar Babu Addanki.** Hereafter my surname is known as **PARASA MOUNIKA** (New Name) W/o. **Sridhar Babu Addanki.**

CHANGE OF NAME

I, **VELURU SUBBAIAH** (Old Name), W/o. **Subbaiah Veluru**, Resident of Flat No.302, Kundeti Gold, Mutyalareddy Nagar, Guntur, Guntur District - 522007, Andhra Pradesh. I have changed my name as **SUJATHAMMA VELURU** (New Name) W/o. **Subbaiah Veluru**. Hereafter my name is known as **SUJATHAMMA VELURU** (New Name) W/o. **Subbaiah Veluru.**

यूनियन बैंक Union Bank of India

జొన్నలగడ్డ బ్రాంచి, డి.నెం.1-27,శివాలయం సెంటర్, జొన్నలగడ్డ, గుంటూరు జిల్లా. ఫోన్ : 96536 34102

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.28-03-2025, శుక్రవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.28-03-2025 మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	ఋణ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో	నికర తూకం గ్రాముల్లో
1	341026630000143	రాపూరి జ్యోతి, భర్త : సుబ్బారావు, డి.నెం.2-52/ఎ, యస్‌టి కాలనీ, జొన్నలగడ్డ, గుంటూరు జిల్లా.	84.600	72.430

తేది: 17-03-2025, ప్రదేశం: జొన్నలగడ్డ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జొన్నలగడ్డ బ్రాంచి, గుంటూరు జిల్లా.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

అమరావతిరోడ్ బ్రాంచి

హిందూ కాలేజి ఆఫ్ ఫార్మశీ క్యాంపస్, అమరావతి రోడ్, గుంటూరు. ఫోన్ : 0863-2220088, 2220084, Mail: amagun@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా : శ్రీ ఖావిరెడ్డి వెంకట లెనిన్, తండ్రి: ప్రభాకరరావు, నివాసం: ఫ్లాట్ నెం.304, శ్రీనివాస పెరల్ అపార్ట్‌మెంట్, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **సహ ఋణగ్రహీత : శ్రీ ఖావిరెడ్డి నళిని, భర్త: శ్రీ ఖావిరెడ్డి వెంకట లెనిన్,** నివాసం: ఫ్లాట్ నెం.304, శ్రీనివాస పెరల్ అపార్ట్‌మెంట్, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509.

సర్ / మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) క్రింద నోటీసు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **తేది. 28-10-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా చెల్లించవలసిన బకాయి మొత్తం కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) నందలి రూలు 4/8 చదువుకొనవలసిన రూల్స్ ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **04-05-2023** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును ప్రాంతీయ భాషా మరియు ఇంగ్లీషు బాషా దినపత్రికలలో రూలు 8(1) & 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 చట్టము నందలి సెక్షన్ 13(4) (ఎ) ద్వారా దిగువ సంతకందారుకు సంక్రమించిన అధికారాల ద్వారా స్వాధీనం చేసుకున్న ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)ల యొక్క స్థిరాస్తులను విక్రయించడం ద్వారా బ్యాంక్‌కు రావలసిన బకాయిలను రాబట్టుకొనవలసిందిగా దిగువ సంతకందారు ప్రతిపాదించియున్నారు.

కనుక, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 చట్టము నందలి రూల్ 8(6) క్రింద అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలోపున పూర్తి బకాయిలను చెల్లించవలసినదిగా 30 రోజుల ప్రకటనను జారీచుయడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజుల లోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో సహా చెల్లించి, బ్యాంక్ స్వాధీనములో ఉన్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చివరి అవకాశం ఇవ్వడమైనది.

అట్లు చెల్లించుటలో విఫలమైన ఎడల ఈ క్రింద పేర్కొన్న పద్ధతులలో **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన** ఆస్తులు విక్రయించబడుతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి గల వ్యక్తుల నుండి కొటేషన్‌లు పొందుట లేదా **(బి)** పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా **(సి)** ఇ-వేలం పద్ధతి ద్వారా బహిరంగ వేలం నిర్వహించుట లేదా **(డి)** ప్రైవేటు ఒప్పందం ద్వారా.

ఋణసౌకర్యము వివరములు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత నోటీసు తేది	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది
హౌసింగ్ లోను నెం.: **59770600000446** రూ.20,80,000/- హౌసింగ్ టాప్-అప్ లోను నెం.: **59770600000566** రూ.4,84,000/-	28.10.2022	04.05.2023	04.05.2023
	తేది.**04-10-2022** నాటికి రూ. **27,81,973.51** (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) ప్లస్ **తేది.05-10-2022** నుండి వర్తించని వడ్డీ మరియు చెల్లించేనాటికి ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా.		

ఆస్తి వివరములు :

షెడ్యూలు-ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్‌డివిజన్, పెదకాకాని యస్ఆర్ఓ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అగతవరప్పాడు గ్రామపంచాయతీ లోని డి.నెం.78/బి నందు ఎ.2.63 సెంట్ల విస్తీర్ణము, డి.నెం.83/1 నందు ఎ.1.43 సెంట్ల విస్తీర్ణము, డి.నెం.77 నందు ఎ.1.18 సెంట్ల విస్తీర్ణము, డి.నెం.78 నందు ఎ.1.95 సెంట్ల విస్తీర్ణము మరియు డి.నెం.83/ఎ1 నందు ఎ.1.43 సెంట్ల విస్తీర్ణము, మొత్తం 5 డి.నెంబర్ల కలుపుకొని ఎ.8.62 సెంట్ల విస్తీర్ణములో ప్లాట్ నెంబర్లు 5,5ఎ,6,6ఎ,7,7ఎ లోని 812 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన **"శ్రీ శ్రీనివాస పెరల్"** నందు 2వ అంతస్థులోని డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.304కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.21,22,23 యొక్క స్థలము ఆస్తి -89'.2" అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం.1 మరియు 2 యొక్క స్థలము ఆస్తి -82'.0" అ॥, **పడమర :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు - 89'.2" అ॥; **ఉత్తరం :** ఫ్లాట్ నెం.8 మరియు 8ఎ యొక్క స్థలము ఆస్తి -82'.0" అ॥.

షెడ్యూలు- బి : షెడ్యూలు-ఎ ఆస్తిలో 812 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన **"శ్రీ శ్రీనివాస పెరల్"** నందు 1042 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని మరియు కారు పార్కింగ్) ప్లింత్ ఏరియా గల 2వ అంతస్థులోని డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.304కు సంబంధించిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.6 చ॥గ॥లు లేదా 33.94 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్, **తూర్పు :** ఖాళీప్రదేశం, **పడమర :** ఉమ్మడి వరండా. ఈ హద్దుల మధ్యగల మొత్తం 812 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 40.6 చ॥గ॥లు లేదా 33.94 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని అన్ని అనుభుక్తపు మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలు మొ॥ వాటితో సహా కలుపుకొని ఆస్తి.

ఇది చట్టం సందు/అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద బ్యాంకునకు లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

స్థలం : గుంటూరు, తేది : 10-03-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,బ్యాంక్ ఆఫ్ బరోడా.

'కన్నీటి పాదయాత్ర'కు తరలిరండి

అగ్రిగోల్డ్ బాధితులకు అసోసియేషన్ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-పెదకాకాని/ఫిరంగిపురం/ప్రత్తిపాడు : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 19వ తేదిన ఉదయం 10 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ధర్నా చౌక్ వరకు జరిగే 'అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర'కు జిల్లాలోని అగ్రిగోల్డ్ బాధితులు తరలిరావాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంటూరు జిల్లాలోని పెదకాకాని, ఫిరంగిపురం, ప్రత్తిపాడు మండలాలలో అసోసియేషన్ నాయకులు సోమవారం విలేకరుల సమావేశాలతో పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో ఇంటింటికి తిరిగి అగ్రిగోల్డ్ బాధితులను కలుసుకుని కన్నీటి పాదయాత్ర జయప్రదం చేయాల్సిన ఆవశ్యకతను వారికి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి పది సంవత్సరాల తొమ్మిది నెలలు గడిచిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కంపెనీ ఆస్తులను అటాచ్‌మెంట్ చేసినప్పటికీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపులు చేయటంలో తాత్సారం చేసి, విఫలమైందన్నారు, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాధితులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా పువ్వులలో పెట్టి వారి ఇళ్లకు పంపుతామన్న మాటను విస్మరించి, నిలువునా మోసం చేసిందన్నారు. నేడు అధికారం తిరిగి చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో బాధితులకు అందరికీ డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ తొమ్మిది నెలలు పాటు కాలయాపన చేయటం అన్యాయమన్నారు. నెల్లూరు, ప్రకాశం మరికొన్ని జిల్లాలలో కోట్లాదిగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్లగొట్టబడటంతో బాధితులలో మరోసారి తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, నేటి వరకు నిర్దిష్టమైన చర్యలు ఒక్కటి కూడా చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టాల్సిన పని లేకుండా మా అసోసియేషన్ స్పష్టమైన సూచనలు చేసినప్పటికీ తగు కార్యాచరణ ప్రారంభించకపోవడం అత్యంత విచారకరమన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన అధికార బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ అంశంపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, న్యాయపరమైన చిక్కులను సత్వరమే తొలగించాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణ బాధ్యతను ఆర్డీవో, డీఎస్పీలకు అప్పగించాలని, అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్య కుటుంబ సభ్యుల పేర, వారి

బినామీల పేర ఉన్న సకల ఆస్తులను అటాచ్‌మెంట్ చేసి కోర్టులో కంపెనీ చేస్తున్న మోసపు ఎత్తుగళ్లను ప్రభుత్వం సమర్థవంతంగా తిప్పికొట్టాలని, నివాసాలకు పనికొచ్చే అగ్రిగోల్డ్ ఆస్తులను చిన్నచిన్న ఇళ్ల స్థలాలు గాను, వ్యవసాయ భూములు గాను విభజించి, బాధితులకు వారి డిపాజిట్ల కింద ప్లాట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాలలో పూల రవితేజ, బొట్టు శ్రీనివాసరావు, అంకమ్మ, కాంతారావు, మాదాసు చిన్నప్ప, ధర్మవరపు కిషోర్, ఆలిబాయ్, రామిశెట్టి ఆదేశ్వరరావు, వలి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైనా..

విశాలాంధ్ర-మంగళగిరి: అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి పది సంవత్సరాల తొమ్మిది మాసాలు గడిచి ప్రభుత్వాలు మారుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించ దంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ అధ్యక్షులు చక్రధర్ బాబు, నియోజకవర్గ కార్యదర్శి కే భాస్కర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసిందని వారు మండిపడ్డారు. పది లక్షల ఎక్స్ గ్రేషియా పువ్వుల్లో పెట్టి ఆత్మహత్యలకు పాల్పడిన వారి ఇళ్లకు పంపుతాను అంటూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మరిచిపోయి మోసం చేశారని వారు మండిపడ్డారు. నేడు అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తానని వాగ్దానం చేసిందని, ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ 9 మాసాల కాలయాపన చేయటాన్ని బాధితుల్లో మరోసారి తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని వారు అన్నారు. అగ్రిగోల్డ్ అంశంపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి న్యాయపరమైన చిక్కులను సత్వరమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు జరుగు అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రలో ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అనైక్య మోసానికి పదేళ్లు..

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఈ నెల 19న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు కోరారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఆర్థిక మోసాలకు పాల్పడి పదేళ్ల తొమ్మిది నెలలు గడిచినా బాధితులకు న్యాయం చేయ డంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరో పించారు. గత ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకుండా అలసత్వం వహిస్తున్నారని ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలైనా అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేలా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.

కార్యక్రమంలో, నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, ఆరాధ్యుల రామకృష్ణ, అసోసియేషన్ నాయకులు హనుమంతరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై శ్రద్ధ తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల్లో జీఎస్‌డబ్ల్యూ ఎస్ సర్వేలు, పీ4 సర్వేల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్.233 / 2023

బిట్వీన్ :
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ,
రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ
.... వాది

మరియు

ఆత్మకూరు శరత్ చంద్రబాబు, తండ్రి ఆత్మకూరు వెంకట రావు,
R/o డోర్ నెం. 16-4-48, ఫ్లాట్ నెం. 2బి, లక్ష్మి నివాసం అపార్ట్ మెంట్స్, యాదవ హై స్కూల్ దగ్గర, పాత గుంటూరు-522001, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
... ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.09-04-2025 వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

వాయిదా తేది: 09.04.2025
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)

కునుకు రాజశేఖర్
వాది తరుపు అడ్వకేట్, గాంధీ నగర్,
విజయవాడ-520003

BEFORE THE HON'BLE ASSISTANT COMMISSIONER BENGALURU NORTH, AT BENGALURU
R.A/YLK/ No. 382 OF 2023-24

BETWEEN:
SMT. ASHWATHAMMA Wife of Kadirappa @ Lal Kadirappa, Aged about 62 years, R/at: No.123, Channahalli Village, Jala Hobli, Yelahanaka Taluk, Bengaluru- 562 157 Kamataka
....APPELLANT
AND
THE THASILDHAR AND OTHERS & Ors.
....RESPONDENTS

NOTICE / SUMMONS TO THE RESPONDENT No.2

To,
R-2. SRI. KATTURI CHANNAVEERIAH Son of Katturi Brammiah, Aged about years, R/at: Kondapathhur Village, Guntur District, Andra Pradesh-522112

Whereas, the above named appellant instituted a appeal against you in R.A9 YLK) No.382/2023-24 seeking to set-aside MR No.3/1986-87 and other consequential reliefs against the above named you and another Respondent, same is pending on the file of The Hon'ble Assistant Commissioner, Bengaluru North Division. At Bangaluru, in respect of land bearing Sy No.8, measuring 1 acre 23 guntas out of 7 acre 02 gutnas including 10 gutnas karab situated at Chokkanahalli Village, Jala Hobli, Bengaluru North Taluk, earlier Devanahalli Taluk.

You are hereby summoned/ noticed to appear before this Court on the day of **24th day of March 2025 at 3.00 pm** in person or through advocate/pleader to answer questions to the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your evidence. Failing which the petition will be heard and determined as ex-parte.
Given under my hand & seal of the Court, this the **10th day of March, 2025**

**By Order of the Court,
Assistant Commissioner Bengaluru
North Division, Bengaluru**

నివేశన స్థలాలు కేటాయించాలి: చిన్నప్ప

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ భుక్తి కోసం రోడ్ల వెంట పడేసి ఉన్న చిత్తు కాగితాలు..ప్లాస్టిక్ డబ్బాలను ఏరుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వేస్ట్, హెయిర్ పిక్కర్స్‌కు నివేశన స్థలాలు మంజూరు చేయాలని దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ)రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి విజ్ఞప్తి చేశారు. సోమవారం డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీబీఆర్‌సీ రాష్ట్ర మహిళా ట్రైన్ కో-ఆర్డినేటర్ ఎం.హేమలత మాట్లాడుతూ గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో బోడగజంగాలు గత 50 సంవత్సరాల నుంచి సుమారు 70 కుటుంబాలు వేస్ట్ పిక్కింగ్, హెయిర్ పిక్కింగ్ చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆ 70 కుటుంబాలు ఉండటానికి ఇళ్ళు లేక.. కనీసం మౌలిక వసతులైన కరెంట్, రోడ్లు, మంచినీరు సౌకర్యాలు లేక కాలం వెళ్ళబుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం డీబీఆర్‌సీ సిటీ కో-ఆర్డినేటర్ వడ్డే రవితేజ మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు రాజధాని ప్రాంతంలో మంజూరు చేశారని, మంజూరు చేసి పట్టాలు చేతికిచ్చి స్థలాలు చూపించకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం వారు ఉంటున్న స్థలం ఓ ప్రైవేట్ వ్యక్తికి చెందిందని, ఆ వ్యక్తి ఇప్పుడు ఖాళీ చేయించటంతో ఆ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ చొరవ తీసుకొని రోడ్డును పడ్డ ఆ కుటుంబాలకు షెల్టర్ ఏర్పాటు చేసి వెంటనే నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామం నుంచి వేస్ట్, హెయిర్ పిక్కర్స్ కుటుంబాలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-నరసరావుపేట: పదవ తరగతి పరీక్షా కేంద్ర మైన శంకర భారతీపురం హైస్కూల్‌లో పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సోమవారం పర్యవేక్షించారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సోమవారం ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షల నిర్వహణ సరళిని సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలో స్థానిక శంకర భారతీ పురం హైస్కూల్‌లో పరీక్షా కేంద్రంలో ఉన్న వసతులను పరీక్షా నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం
ఆరోగ్యానికి ఎంతో మేలు: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (ఏపిసిఎన్ఎఫ్) విధానంలో పల్నాడు జిల్లాలోని రైతులందరూ పంటలను సాగు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కషాయాలు, తెగుళ్లు, పెరటి తోటల పెంపకం, పుస్తకములు పాంప్లెట్స్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రసాయన పురుగుమందుల వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కషాయాలు పంటలపై పిచికారి చేసి ఉత్పత్తులను తినడం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పెరటి తోటలో పండించిన కూరగాయల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, అవి తినటం వలన కుటుంబ సభ్యులకు పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. గ్రామాల్లోని ఖాళీగా ఉన్న అంగన్వాడి సెంటర్, స్కూల్లో, పెరటి తోటలు వేసుకో వడం వలన 365 రోజులు విషరహితంగా తీసుకోవచ్చని, ఆహారం తీసుకోవడం వలన బాలింతలు, గర్భవంతులు, చిన్నపిల్లల, కిషోర్ బాలికలు, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులందరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమలకుమారి . జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణప్రియ, డిఆర్ఓ మురళి, వ్యవసాయ అధికారి ఐ.మురళి, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి, స్టేట్ ఎన్ఎఫ్ఏ మన్విత, జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మేరీ, సౌజన్య, బేబీ రాణి, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-నరస రావుపేట: విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌కుమార్ చెప్పారు. సోమవారం 17 మంది దివ్యాంగులైన విద్యార్థులు డిగ్రీ, పీజీ, డిప్లొమా, ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న పేద, అర్హులైన విద్యార్థులు మొత్తం 17 మంది దివ్యాంగులైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సహాయక సంస్థ ద్వారా ఉచితంగా ల్యాప్ టాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్. జిల్లా రెవెన్యూ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో 74 ఫిర్యాదులు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 74 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వారి కొరకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

అన్న క్యాంటీన్ ఆహారంపై ప్రజలు సంతృప్తి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకుంటున్న ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ, రూ.5లతో ఆకలి తీరుస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ దగ్గరలో ఉన్న అన్న క్యాంటీన్‌ను పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్లా మాధవితో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ప్రజలతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5లకే నాణ్యమైన, రుచికరమైన ఆహారం పేదలకు అందుతుందన్నారు. ప్రధానంగా మిర్చి యార్డ్ దగ్గరలోని క్యాంటీన్‌లో పూటకు ఐదు వందల మందికి పైగా ఆహారం తీసుకుంటున్నారన్నారు. ప్రజలు కూడా ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. ప్రజలు క్యాంటీన్‌లో అందే ఆహారంపై తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియచేయవచ్చన్నారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చే అక్షయపాత్రల వలె నిలిచాయని, ఆకలితో ఉన్నవారికి రూ.5లకే ఆహారం అందించి వారికి అన్నపూర్ణలాగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచేలా ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్లను ప్రారంభించారని చెప్పారు.

పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న గుంటూరు బ్రాడీపేట లోని శ్రీ శారద నికేతన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో 229 మంది విద్యార్థులకు గాను వంద శాతం పరీక్షలకు హాజరైనారని జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుక కలెక్టర్‌కు వివరించారు. పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్ సూచనలు జారీ చేసారు. విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను పరిశీలించి అందులో అందుబాటులో ఉంచిన మెడిసిన్‌ను పరిశీలించారు. ఈ రోజు జరిగిన పరీక్షల్లో 29,449 మంది విద్యార్థులకు గాను, 27,350 మంది హాజరయ్యారు. 156 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, శ్రీ శారద నికేతన్ హెడ్ మాస్టర్ ఉషా కుమారి తదితరులు పాల్గొన్నారు.

రూ.1534 కోట్ల అంచనాలతో 2025-26 వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలో వార్డుల వారీగా సమగ్రాభివృద్ధికి దోహదపడేలా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా సుమారు 361 పనులకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని స్టాండింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన కొమ్మినేని కోటేశ్వరరావు తెలిపారు. స్టాండింగ్ కమిటీ సమావేశం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. నగర మేయర్ హాజరుకానందున ఏపీ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ 1955 ప్రకారం స్టాండింగ్ కమిటీ సభ్యుల్లో ఒకరిని సమావేశానికి తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చన్న నిబంధన మేరకు స్టాండింగ్ కమిటీ సభ్యులు కొమ్మినేని కోటేశ్వరరావును అధ్యక్షులుగా... మిగిలిన సభ్యులు ఏకాభిప్రాయంతో ఎన్నుకొని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు, అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో రూ.670.23 కోట్ల ప్రారంభ నిల్వ, రూ.864.04 కోట్ల జమలు అంచనాలతో రూ.1534.27 కోట్ల 2025-26 వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎగ్జామినర్ నాగేంద్ర కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, సెక్రెటరి పి.శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర కౌలు చట్టాన్ని తీసుకురావాలి

జగన్నాథం, విఠల్ రెడ్డి



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కౌలు రైతుల రక్షణ-సంక్షేమం కోసం నూతన సమగ్రమైన కౌలు చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీవీ జగన్నాథం, కంజుల విఠల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుంటూరు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో జేసీ భార్గవ తేజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తమ విన్నపాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుకు చేరవేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ అధ్యయనం మేరకు 32 లక్షల మంది కౌలురైతులు ఉన్నారని అంచనా వేయగా ఇందులో ఎటువంటి భూమిలేని పేద కౌలురైతులే 8 లక్షల మంది దాకా ఉంటారని అధ్యయనంలో తెలియజేశారన్నారు. అన్ని పంటల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. వాణిజ్య, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలు రైతులకు మాత్రం వ్యవసాయ, ఉద్యాన, తదితర పథకాలు, బ్యాంక్ రుణాలు ఏమి దరి చేరడం లేదన్నారు. కనీసం కౌలు గుర్తింపు కార్డులు కావాలన్నా భూయజమాని సంతకం ఉండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవ్వరూ సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ కారణంగా గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని చెప్పారు. కార్డులు లేకపోతే బ్యాంకు నుంచి పంట రుణాలు తీసుకోలేక పోతున్నారని, ఇటువంటి పరిస్థితిల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతుందన్నారు. పండించిన పంటకు మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగు భారాలు పెరిగి అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గంలేక కౌలు రైతులు అతి చిన్న వయస్సులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఈ ఎనిమిది నెలల కాలంలో 180 మందికి పైగా రైతాంగం ఆత్మహత్య చేసుకున్నారని, ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే ఉన్నారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్టర్‌లో కూడా కౌలు రైతులను నమోదు చేయడం లేదన్నారు. వ్యవసాయ సంక్షోభం నుంచి కౌలు రైతులను రక్షించాలంటే ఒక సమగ్రమైన కౌలు చట్టం అవసరమని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి దామాషాన్ని బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు తలపునేని స్టాలిన్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: కుటుంబ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రూ. 3వేలు భృతి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు కావస్తున్న ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి సుభాని అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించి నిరుద్యోగులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఏరియా ఏఐవైఎఫ్ కార్యదర్శి కె మల్లికార్జున్,నరసరావు పేట ఏరియా ఏఐవైఎఫ్ కార్యదర్శి రొద్దా అంజి రెడ్డి, రాజు పాల్గొన్నారు.

నగరంలో 'కాలగమనం' ట్రైలర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో కాలగమనం చిత్రం ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామీణ నేపథ్యంలో తీసిన చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని హీరో రాజా హీరోయిన్ లావణ్య రామారావు కోరారు. బందర్ రోడ్ లోని బాలోత్సవ్ భవన్ లో దర్శక, నిర్మాత బుర్రి సుధాకర్ నిర్మించిన కాలగమనం సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం అభిమానుల సమక్షంలో కోలాహలంగా సాగింది. తొలుత సినిమాకు సంబంధించిన ఒక పాటను ఆవిష్కరించగా ఆ పాటకు హీరో రాజా హీరోయిన్ లావణ్య జంటగా కలిసి స్టెప్పులు వేసి అందర్నీ అలరించారు. అనంతరం ట్రైలర్ ను అతిరధుల సమక్షంలో ఆవిష్కరించారు. ట్రైలర్ చాలా బాగుందని గ్రామీణ నేపథ్యంలో తీసిన ఈ సినిమా అందర్నీ ఆకట్టుకుంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హీరో రాజా హీరోయిన్ లావణ్య మాట్లాడుతూ కాలగమనం చిత్రాన్ని కుటుంబ సమేతంగా ప్రేక్షకులు వీక్షించవచ్చని తెలిపారు. ఏ విధమైన అసభ్యసన్నివేశాలు గాని, అసభ్య పదజాలం ఈ చిత్రంలో లేవని చెప్పారు. దర్శకుడు బుర్రి సుధాకర్ ఈ చిత్రంలో బడ్జెట్కు ఏమాత్రం వెనకంజ వేయకుండా నూతన నటీనటులతోనే చక్కని చిత్రాన్ని తీయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అనంతరం దర్శకుడు బుర్రి సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో తీసిన బలగం చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రేక్షకులందరికీ తెలుసని అదే రీతిలో కాలగమనం చిత్రాన్ని కూడా నిర్మించడం జరిగిందన్నారు. కాగా జబర్దస్త్ టీమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. తమదైన పంచ్ డైలాగులతో అందర్నీ అల్లరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఫిలిం ఛాంబర్ మాజీ అధ్యక్షులు మధు మోహన్ వేగ జువెలరీ అధినేత వనమా సుధాకర్,కాపా శ్రీనివాసరావు విచ్చేసి సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం 22వ వార్షికోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-గంపలగూడెం : భూత,భవిష్యత్, వర్తమాన, కాలజ్ఞానం మన అందరికీ అందించిన మహా రుషి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ,గోవిందమాంబల కళ్యాణం సోమవారం ఉదయం10 గంటలకు మండలంలోని సత్యాలపాడు గ్రామ సమీపంలోని ఆలయంలో ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు పేటల పై కూర్చొని స్వామివారికి కన్యాదానం గావించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలో 10వ తరగతి పరీక్షలు సోమవారం నాడు ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి పి వి డి ఎల్ .నరసింహారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో మొత్తం 787 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కావలసి ఉంది .మండలంలో మొత్తం ఐదు సెంటర్లలో పరీక్షలు ప్రారంభ మైనట్లు ఆయన తెలిపారు. గంపలగూడెంలో మూడు సెంటర్లు, ఊట్కూరులో రెండు సెంటర్లు ద్వారా విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది. నేడు 771 మంది హాజరు కాగా 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు తెలిపారు.

వ్యాయామం తప్పని సరి : డాక్టర్ పల్లేం అకాష్

విశాలాంధ్ర-గుడివాడ : వ్యాయామం అనేది లావుగా ఉన్నారా సన్నగా ఉన్నారా నియమం లేదని ఎవరైనా చేయాల్సిన అవసరం ఉందని కనీసం 30 నిమిషాల నుండి గంట వరకు వయసును బట్టి తగిన వ్యాయామం చేయడం అవసరమని డాక్టర్ పల్లేం అకాష్ అన్నారు. సోమవారం స్థానిక అంజనేయ ఫంక్షన్హాల్లో బిహెచ్ఎంపిఏ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు అధ్యక్షతన గుండె కవాటాల ప్రథమ చికిత్సపై పెద్దేశ్వర హెల్త్ కేర్ సెంటర్ సిఈవో పల్లెం ఆకాష్ ఆర్ఎంపి వైద్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాలమాన పరిస్థితులు మనిషి జీవన గమనంలో వేగం వల్ల గుండె అలసటకు లోనవుతున్నారన్నారు. ఈ క్రమంలో తీసుకునే ఆహారం ఒక కారణం అయితే తగిన వ్యాయామం లేకపోవడం మరో కారణం అన్నారు. నడక, సైక్లింగ్, వ్యాయామాలతో పాటు తక్కువ నూనెలతో కూడిన ఆహారం గుండె పదిలానికి ఆస్కారమన్నారు. బిహెచ్ఎంపిఏ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందూరి ఉమాశంకర్ మాట్లాడుతూ గుడివాడ ఏరియా సంఘం ఒక నిధిని ఏర్పాటు చేసి తద్వారా చనిపోయిన ఆర్ఎంపీకి అదే రోజు మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందచేయాలనే తలంపు ఆర్ఎంపీల ముందు ఉంచగా అందుకు సభ్యులందరూ ఆమోదం తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన ఆర్ఎంపి వైద్యులకు చిరు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోలా సింహాచలం, మేదూరి రమేష్ బాబు, ఆర్ఎంపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు నాగిపోగు కోటేశ్వరరావు, బిహెచ్ఎంపిఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగచంద్రశేఖర్, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పంగా ఎర్రన్నాయుడు, అగ్నిహోత్రం ఫణి గోపాల్, సభ్యులు చీకుర్తి ప్రదీప్కుమార్, అబ్దుల్ మతీన్, లక్ష్మణరావు, జేవీ లక్ష్మీనారాయణ, కంబాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రావెళ్ల ట్రస్ట్ సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లికి చెందిన పేద విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసం కోసం రావెళ్ల ట్రస్ట్ చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ రూ. 10వేలు ఆర్థికసహాయం చేశారు. మేకావారిపాలెంలోని ఆర్ కె.కన్వెన్షన్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినికి నగదుసాయం అందించారు. విశాఖపట్నం కేజీహెచ్లో చికిత్స పొందుతున్న మరో ఇద్దరికి చెరొక పదివేలు చొప్పున సాయమందించినట్లు ఉదయ్కుమార్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ట్రస్ట్ అధ్యక్షుడు నిడమానూరి దిలీప్ కుమార్ , కృష్ణమోహన్, పరుచూరి సురేష్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో గ్రామీణ కృషి అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిదిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల ఆధ్వర్యంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు. మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. వేపాకు కషాయం,ఎలుకల యాజమాన్యం గురించి కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ డి. సుధారాణి అవగాహన కల్పించారు. చీడ పీడలు యాజమాన్యంలో వేపాకుల ప్రాముఖ్యతను వివరిస్తూ వేపాకులు కషాయం తయారీ విధానాన్ని వినియోగించే పద్ధతిని రైతులకు తెలియజేశారు. డాక్టర్ రేవతి , పరుచూరి .సుభాష్ చంద్రబోస్, మైనేని. మధుసూదనరావు ,అరవపల్లి శేష బపయ్య, ప్రసాద్రావు అప్పికట్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

74 మంది వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులకు హ్యుందాయ్ మోబిస్లో ఉద్యోగవకాశాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కు (స్వయంప్రతిపత్తి) చెందిన 74 మంది విద్యార్థులు కియా కంపెనీకి కీలకమైన భాగాలు, సేవలను అందించే ముఖ్యమైన సప్లయర్ హ్యుందాయ్ మోబిస్ లో ఉద్యోగవకాశాలను పొందారు. ఎంపికైన అభ్యర్థులకు వసతితోపాటు రూ.2.20 లక్షల వార్షిక వేతన ప్యాకేజీని కంపెనీ ప్రకటించింది. వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ శ్రీనివాస్ సమక్షంలో కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందించారు. హ్యుందాయ్ మోబిస్ సంస్థ వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్లో ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ను సోమవారం నిర్వహించింది. సుమారు 120 మంది విద్యార్థులు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్లు, ఇంటర్వ్యూకు హాజరయ్యార. వారిలో 74 మంది అభ్యర్థులు ఉద్యోగ ఆఫర్లను అందుకున్నారు. రిక్రూట్మెంట్ డ్రైవ్ తరువాత, ఎంపికైన వారికి హ్యుందాయ్ మోబిస్ ప్రతినిధులు జన్నారాయణ, విజయ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణరెడ్డి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఎంపికైన 74 మంది అభ్యర్థుల్లో 60 మంది డిప్లొమా హోల్డర్లు కాగా, 14 మంది ఇంజినీరింగ్కు చెందిన వారన్నారు. విద్యార్థులు వారి గ్రాడ్యుయేషన్, డిప్లొమా కోర్సు పూర్తయ్యేలోగా ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి తమ సంస్థ కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జి వడ్డికాసులు, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కిషోర్ రెడ్డి, ఇతర ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

హక్కులు తెలుసుకోండి... న్యాయం పొందండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): వస్తువుల నాణ్యత, పరిమాణం, స్వచ్ఛత, ప్రమాణం, ధర తదితర అంశాల గురించిన సమాచారం పొందే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందని డాక్టర్ అంబేద్కర్ లా కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ బి.సాంబశివరావు అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కెబిఎన్ కళాశాల కామర్స్ విభాగం, కళాశాల కన్స్యూమర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశ్యాలు, వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వివాద పరిష్కార యంత్రాంగం, వాటి పాలనా పరిధి, నష్టపరిహారాలు, చట్టపరమైన ఉపశమనాలు తదితర అంశాలపై విద్యార్థులను జాగృతపరిచారు. వినియోగదారులకు సమాచార హక్కు, ఎంచుకునే హక్కు, భద్రతా హక్కు ఉన్నాయని, ప్రశ్నించకపోతే వినియోగదారులు తప్పనిసరిగా నష్టపోతారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ వ్యాపారస్తులు చేసే మోసాల నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చిందని, వీటి గురించి అవగాహన పొందటం ద్వారా మోసాల నుంచి పూర్తి రక్షణ పొందవచ్చన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ దళారీ వ్యవస్థను నివారించడం, వినియోగదారుల సంఘాలు చైతన్యవంతంగా పనిచేయడం ద్వారా వ్యాపారస్తులు చేసే మోసాలను అరికట్టవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కళాశాల వాణిజ్య శాఖాధిపతి ఎన్. హేమంత్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ కె. శివప్రకాశ రావు, క్లబ్ కోఆర్డినేటర్ ఎ.గోపాలకృష్ణ, సభ్యులు డి. పవన్ కుమార్, సి.హెచ్. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బైపాస్, లోకల్ బైపాస్ లను అనుసంధానించే రోడ్ల అభివృద్ధికి కృషి

నున్న రైతులకు గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు హామీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నున్న ప్రాంతంలో చిన ఆవుటపల్లి - గొల్లపూడి జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), నున్న లోకల్ బైపాస్ రోడ్లను అనుసంధానించే రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. రామవరప్పాడు ఫ్లై ఓవర్ నుంచి విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్డు మీదగా నున్న గ్రామ సమీపంలో నుంచి నేషనల్ ను అనుసంధానించే రామవరప్పాడు ఫ్లై ఓవర్ - నున్న రోడ్డుతోపాటు స్థానిక సాయిబాబా ఆలయం నుంచి నున్న లోకల్ బైపాస్ వరకు ఉన్న మెటల్ రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తానన్నారు. ఈ రెండు రోడ్లు అభివృద్ధి కోసం స్థానిక రైతులు విజయవాడ గురునానక్ కాలనీలోని కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావును కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ రెండు రోడ్లను అభివృద్ధి చేయడం వల్ల విజయవాడ నగరంపై ప్రస్తుతం పడుతున్న ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అంతేగాకుండా రామవరప్పాడు ఫ్లై ఓవర్ నుంచి నేషనల్ బైపాస్ వరకు రోడ్డు అభివృద్ధికి ఎలాంటి భూ సేకరణ అవసరంలేదని రైతులు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని నున్న పాతపాడు గ్రామాలతోపాటు గన్నవరం మండలం ముస్తాబాద, సూరంపల్లి గ్రామాల ప్రజలకు కూడా ఈ రోడ్డు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే నున్న లోకల్ బైపాస్ నుంచి కేవలం కిలోమీటరు మేర సాయిబాబా గుడి రోడ్డు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడంలేదని తెలిపారు. ఈ రెండు రోడ్లను సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి చేసేందుకు చర్యలు

చేపట్టాలని రైతులు కోరారు. రైతులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గంలో నున్న కీలకమైందని, ఆ గ్రామాభివృద్ధికి తన వంతు కృసి చేస్తానన్నారు. రామవరప్పాడు ఫ్లై ఓవర్ నుంచి నేషనల్ బైపాస్‌ను అనుసంధానించే మెటల్ రోడ్డుతోపాటు నున్న లోకల్ బైపాస్ వరకు సాయిబాబా గుడి రోడ్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంకట్రావును కలిసిన వారిలో పంచాయతీ వార్డు సభ్యుడు గంపా శ్రీనివాస్ యాదవ్, బూరుగుల చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు మూలగోళ్ల సుబ్బారెడ్డి, రైతు నాయుడు గుంకట సుబ్బారెడ్డి, రైతులు గుంటక గోపాలరెడ్డి, అవుతు శివారెడ్డి, భాస్కర్ నాయక్, భూముల బాలశేఖర్‌రెడ్డి, చాగంటి లక్ష్మారెడ్డి, గుంటక ప్రభాకర్ రెడ్డి, హనుమాన్ రెడ్డి, బొంతు శ్రీనివాస్ రెడ్డి, కుర్రే నరసింహారెడ్డి, యాలాల పాములు తదితరులు ఉన్నారు.

టీడీపీ నాయకుడిపై దాడి

పోలీసుల అదుపులో నిందితులు

నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు : కాగిత

విశాలాంధ్ర-పెడన : వైసిపి మూకలు ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆరోపించారు. పెడన పట్టణ టిడిపి నాయకుని పై స్థానిక నవరంగ్ టీ స్టాల్ వద్ద దాడికి పాల్పడిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న సులేమాన్ దాదాను స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో పరామర్శించారు. సులేమాన్ దాదాను పరామర్శించిన ఎమ్మెల్యే దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారెవరైనా ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.కార్యకర్తలపై జరిగే దాడులను సహించేది లేదని, సుమోటోగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని కాగిత కృష్ణప్రసాద్ హామీ ఇచ్చారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకుసూచించారు.పుంగనూరు ఘటన మరవకముందే మరో దాడి...ఈ ఘటన రాజకీయ ప్రేరేపితమా? దాడి వెనుక ఏ కారణాలు ఉన్నాయన్నది ఇంకా స్పష్టత రాలేదు. అయితే పుంగనూరు ఘటన మరవక ముందే మరో టిడిపి కార్యకర్తపై జరిగిన ఈ దాడి హత్యాయత్నమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని టిడిపి నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిపై స్థానిక టిడిపి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలుదెబ్బతింటున్నాయా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయని వారు ఆరోపించారు.పెడన పట్టణంలో ఆదివారం రాత్రి టిడిపి కార్యకర్తపై జరిగిన దాడి ఉద్రిక్తత సృష్టించింది. ఈ నేపథ్యంలో, పట్టణంలో భద్రతను పెంచేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు, బందర్ డీఎస్పీ రాజా పర్యవేక్షణలో బందర్ రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పట్టణంలోని కీలక ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచారు. పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గంగాధర్ రావు పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. రాజకీయ అల్లర్లు జరుగకుండా ఎలాంటి పరిస్థితులైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలనిసూచించారు..పెడనలో సంచలనం సృష్టించిన టీడీపీ నాయకుడిపై దాడి ఘటనలో పలువురు నిందితులను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. ఉన్నతాధికారుల విచారణ జరుగుతుందని, విచారణ అనంతరం పూర్తి నివేదిక వెలువరిస్తామని ఎస్ఐ వివరించారు. ఈ కేసులో సంబంధం ఉన్న అందరినీ ఒక్కొక్కరిగా అదుపులోకి తీసుకుంటున్నామని,

పారదర్శకంగా మైనింగ్ కార్యకలాపాలు

ఆరోపణలపై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు .. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలు జరిగేలా పటిష్ట పర్యవేక్షణతో నిరంతర అప్రమత్తతతో వ్యవహరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుక, మట్టి రవాణాపై వచ్చే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికల సమర్పణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జి.కొండూరు మండలం, కోడూరు గ్రామ కొత్త చెరువుతో పాటు నందిగామ మండలం చిన నందిగామ వద్ద డంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఏపీఎస్‌సీఎస్‌సీ లిమిటెడ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట మండలం కొంగర మల్లయ్యగట్టు వద్ద అక్రమ క్వారీయింగ్ ఆరోపణలపైనా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీఎస్‌సీఎస్‌సీ లిమిటెడ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్ సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్దేశ ప్రాంతాల్లో పటిష్ట నిఘాకు కూడా ఈ కమిటీలు పనిచేస్తాయని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ లక్ష్మీ మానస

విశాలాంధ్ర-విజయవాడ: నగరానికి చెందిన ధరణికోట శ్రీలక్ష్మీ మానసకు గోల్డ్ మెడల్ వరించింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన జయయోతి విద్యాపీఠ్ మహిళా విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవంలో ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. జాషువా డేనియేల్ సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని భారతీయ ఆంగ్ల రచన అధ్యయనంలో గొప్పగా వివరించి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. శ్రీలక్ష్మీ విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలో బిఏ పూర్తి చేసుకుని, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో యంఏ ఇంగ్లీష్ విద్యాభ్యాసంలో రాణించారు. సామాన్య కుంటుంబంలో జన్మించి ఉన్నతమైన యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించి యువతకు ఆదర్శంగా నిలవటంతో పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చల్లపల్లి మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. చల్లపల్లి విజయా కాన్వెంట్, చల్లపల్లి రాజా కళాశాలలో ఏ, బి సెంటర్లు, మాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, నాలుగు పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్, ప్రైవేట్(కంపార్ట్మెంట్)కు సంబంధించి మొత్తం 783 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 780 మంది పరీక్షలకు హాజరయ్యారు. ముగ్గురు విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారు. పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్కు చెందిన విద్యార్థులు శ్రీకాకుళం పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షలు రాశారు. ఎమ్యీవో పి.వెంకటేశ్వరరావు పరీక్షా కేంద్రం వద్ద తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాలకు బి.శ్రీరంగవల్లి, వేణుగోపాల్, శర్మ, రమణలు ఛీఫ్ సూపరెంటెండెంట్లుగా వ్యవహరించారు. గుడివాడ డీవైఈవో రవికుమార్ ఫ్లయింగ్ స్క్వాడ్గా తనిఖీలు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పరీక్షా కేంద్రాలకు రావటంతో పరీక్షా కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది.

ప్రతి ఫిర్యాదును పరిశీలించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుకునే ప్రతి సమస్యను శాఖధిపతులు ఫీల్డ్ లెవల్లో పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వీఎంసీ కార్యాలయంలో, జోనల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వాటికి తక్షణ పరిష్కారం కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. పురపాలక సేవలు, రోడ్లు, మంచినీరు, మురుగు కాలువలు, గృహపథకాలు, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 31 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకవల్, అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి.ప్రసాద్, ఇన్‌చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, డిప్యూటీ కమిషనర్ సృజన, ఎస్ఈలు టి సత్యనారాయణ, పి.సత్యకుమారి, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి బయాలజీ సూర్యకుమార్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల ఎలాంటి మరమ్మతులు ఉండకూడదు

నగరంలోని అన్న క్యాంటీన్లలో ఎలాంటి మరమ్మతులు ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. స్థానిక 18వ డివిజన్ రాణిగారితోటలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో ఎలాంటి మరమ్మతులు లేకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ ఉన్న మరమ్మతులను తక్షణం చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.